వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 35 విశాఖపట్నం, 10 నవంబరు 2022 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



మీ లక్ష్మీ దీపపు ఒత్తులు
కార్తీక దామోదర స్వామి కొరకు
ఆర్డర్ చేయండి
నేరుగా మీ ఇంటికే అందించ
బడతాయి
పువ్వు ఒత్తులు..కాడ
ఒత్తులు..365
ఒత్తులు..కమలం ఒత్తులు
9248547596 కశింకోట
Speed Post and APSRTC
DOOR DELIVERY....48 to
72 hours లో


## ఆయనకు దేశం ఎంతో రుణపడి ఉంది



మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతదేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించారు. మన్మోహన్ ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ దేశంలోని పేదవర్గాలకు లబ్ధి చేకూర్చే ఉదారవాద ఆర్థిక విధానాలను తీసుకురావల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

ఆర్థికశాఖ మంత్రిగా మన్మోహన్ 1991లో చేపట్టిన సంస్కరణలు భారత్ కొత్త మార్గంలో పయనించడానికి అవసరమైన దారిని చూపించాయని కొనియాడారు. అప్పుడు తాను మహారాష్ట్రలో మంత్రిగా ఉన్నానన్నారు. ఆర్థిక సంస్కరణల వల్లే రోడ్ల నిర్మాణానికి భారీగా నిధుల్ని సమీకరించగలిగామన్నారు. రైతులు, పేదల కోసం మరిన్ని ఉదారవాద సంస్కరణల్ని తీసుకురావాల్సి ఉందన్నారు. దేశ అభివృద్ధికి ఆర్థిక సంస్కరణలు ఎలా కారణమవుతాయనేదానికి చైనాయే ఉదాహరణ అని గడ్కరీ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందడానికి మూలధన వ్యయం అవసరమవుతుందన్నారు.

రోడ్లు, రహదారుల నిర్మాణానికి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సామాన్య ప్రజల నుంచి కూడా నిధులను సమీకరిస్తోందని గడ్కరీ వెల్లడించారు. కేంద్ర రోడ్లు, రహదారుల శాఖ 26 కొత్త ఎక్స్‌ప్రెస్‌వేలను నిర్మిస్తోందని, అందుకు అవసరమైన నిధులకు ఎలాంటి కొరత లేదని తెలిపారు. రోజుకు 60 కి.మీ రహదారులను నిర్మించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఎన్‌హెచ్ఏఐకి టోల్ రెవెన్యూ సంవత్సరానికి రూ.40వేల కోట్లు వస్తున్నాయని, 2024 కల్లా రూ.1.40 లక్షల కోట్లకు చేరాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు.

## ప్రధాని వచ్చే మార్గాన్ని మరింత ఆకర్షనీయంగా తీర్చిదిద్దండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ పి రాజాబాబు బుధవారం విశాఖపట్నం ఎయిర్ పోర్టు, సింధియా, కాన్వెంట్ కూడలి తదితర ప్రాంతాలలో ప్రధాని వచ్చే మార్గాన్ని జివిఎంసి ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారత ప్రధాని ప్రయాణించే రోడ్డు మార్గంలో మరమ్మత్తులు దాదాపు 80% పూర్తి అయ్యాయని, ఎయిర్ పోర్ట్ వద్ద స్వాగతం కొరకు ఏర్పాటు చేసిన నృత్య బొమ్మలను శుభ్రం చేసి పెయింటింగ్ పనులు చివరి స్టేజ్ లో ఉన్నాయి. మిగిలిన 20% పనులను కూడా ఈ రోజు లోపలే పూర్తి చెయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ప్రోటోకాల్ ప్రకారం వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ముఖ్యంగా రోడ్డు సైడ్ మార్జిన్ లకు ఇరువైపులా వ్యర్థలు లేకుండా చూడాలని, మొక్కల ఆకృతి అందంగా ట్రిమ్ చేయాలని, ఎక్కడికక్కడ పచ్చదనం మరింత ఆకర్షనీయంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మరల మరోమారు ఈ మార్గాన్ని పరిశీలిస్తామని, ఆ సమయానికి మొత్తం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, అదనపు కమిషనర్ వి. సన్యాసి రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, ఎడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, జోనల్ కమిషనర్లు చక్రవర్తి,

(మిగతా 2లో)

## 50వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్



**న్యూఢిల్లీ:** జస్టిస్ డీవై చంద్రచూడ్ భారత దేశ 50వ ప్రధాన న్యాయమూర్తి గా బుధ వారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించారు. సీజేఐగా ఆయన పదవీ కాలం 2024 నవంబరు 10 వరకు ఉంటుంది. జస్టిస్ ఉదయ్ ఉమేశ్ లలిత్‌కు వారసునిగా జస్టిస్ చంద్రచూడ్ బాధ్యతలు స్వీకరించారు.జస్టిస్ ధనంజయ వై చంద్రచూడ్ 2016 మే 13న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన అనేక రాజ్యాంగ ధర్మాసనాల్లో న్యాయమూర్తిగా సేవలందించారు. మైలు రాళ్ళ వంటి అనేక తీర్పులిచ్చారు. అయోధ్య రామజన్మభూమి వివాదం, గోప్యత హక్కు వంటి కేసుల్లో ఆయన విచారణ జరిపారు. సజాతి వ్యక్తుల మధ్య లైంగిక సంబంధాలు నేరం కాదని ఇచ్చిన తీర్పులో కూడా ఆయన భాగస్వామి. దీని కోసం భారత శిక్షా స్మృతిలోని సెక్షన్ 377ను పాక్షికంగా రద్దు చేశారు. ఆధార్ స్కీమ్ చెల్లుబాటు, శబరిమల అంశాల్లో కూడా ఆయన విచారణ జరిపి తీర్పులిచ్చారు. కోవిడ్-19 మహమ్మారి సంక్షోభ సమయంలో కూడా ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కించడానికి చాలా ఆదేశాలు జారీ చేశారు. ఇటీవలే వైద్యుల పర్యవేక్షణలో గర్భస్రావం చేయించుకునే అవకాశం కల్పిస్తున్న చట్టం పరిధిని విస్తరించి,

(మిగతా 2లో)

## ఉక్కు ఉద్యోగులను పట్టించుకోని ప్రధాని

### విశాఖ వస్తున్న సందర్భంగా ఉద్రిక్తత?



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ఎంతోమంది త్యాగధనుల తో వెలసిన ఉత్తరాంధ్రకు పట్టెడన్నం పెడుతున్న విశాఖ ఉక్కు కర్మాగారం..

ఉత్తరాంధ్రలో ఇప్పటివరకు ఏదైనా మహా కర్మాగారం ఉంది అని అడిగితే దేశవ్యాప్తంగా చూపించేది ఒకే ఒక్క ప్లాంట్ అది విశాఖ స్టీల్ ప్లాంట్ రాష్ట్రీయ స్పాత్నిగం లిమిటెడ్.. అటువంటి కర్మాగారాన్ని అందులో పని చేసే కార్మికులను వారి కుటుంబాలను వారి మనోభావాలను కలిపి తూకం వేసి మరి అమ్మేస్తున్న బిజెపి పెద్దలకు పెద్ద విశాఖ రానున్నారు. ఎంత ధైర్యం.. ఎంతటి ధైర్యం.. 636 రోజులుగా విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు నిరసన దీక్ష శిబిరంలో కూర్చుంటూ తమ ఆకలి బాధలను తమ కుటుంబాల వేదనను తెలియజేస్తున్నారు. దీనికోసం ప్రతిపక్షాలైన తెలుగుదేశం పార్టీ జనసేన సిపిఎం సిపిఐ పార్టీలే కాదు చివరకు అధికారిక ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీలు కూడా సంఘీభావం తెలియజేస్తున్నారు. ఎందుకంటే 18 వేల స్టీల్ ప్లాంట్ ఉద్యోగాలతో పాటు 25 వేల కాంట్రాక్టు ఉద్యోగులు వారి కుటుంబీకులు పరోక్షంగా మరో లక్ష మంది ఒక్కసారిగా రోడ్డును పడిపోయే నిర్ణయం తీసుకున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ.. ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోని పంతంతో ఉన్నారు. దేశ రాజధాని ఢిల్లీ వరకు తమ గోడు వినిపించిన విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు ఇన్ని రోజులుగా నిరసన తెలుపుతున్న ఆయనలో చలనం లేదు. అటువంటి వ్యక్తి ఒక్కసారిగా విశాఖ పర్యటనకు ఈనెల 11న వస్తున్నారు. అయితే తమ సమస్యలను



కనీసం వినతిపత్రంలోనైనా వింటారా ఆయన...?

వినరు ఎందుకు వింటారు అంటే ఆ సమస్యను సృష్టించింది పెద్దది చేసింది కూడా ఆ పెద్దాయన. కార్పొరేట్ సంస్థలకు ప్రైవేటు సంస్థలకు పెద్దపీట వేస్తున్న సదరు ప్రధానమంత్రి గారు సాదాసీదా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులను గాని వారి తరుపున పోరాడుతున్న నాయకులను గాని కలిసే అవకాశం లేదు. 636 కాదు కదా మరో వెయ్యి రోజులు నిరసన తెలిపిన కార్పొరేట్ సంస్థల మూటలకు కట్టుబడిపోయిన సదరు ప్రభుత్వ అధినేతలకు ఈ సమస్యలు ఏవి వినపడవు. వినిపించుకోరు కూడా.. వినిపించాలని మీరు ప్రయత్నించిన పోలీసు బలగాలతో తొక్కించి

(మిగతా 2లో)

## ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు కావాలని సంయుక్త కలెక్టరు కె.ఎస్.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం చినవాల్తేరు కె.డి.పి.ఎం .హైస్కూలు నుండి నిర్వహించిన ఓటరు నమోదు అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి కావాలనే నిబంధన కోసం వేచి చూడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. జనవరి 1వ తేదీ మాత్రమే కాకుండా ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబరు 1వ తేదీల నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే యువత ముందస్తు దరఖాస్తులను దాఖలు చేయడానికి వీలు కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇకపై ఓటర్ల జాబితాను ప్రతీ త్రైమాసికంలో తాజా పరచడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అర్హులైన యువత నమోదు చేసుకున్న అనంతరం వారికి ఓటరు ఫొటో గుర్తింపు కార్డు (ఐపిఐసి)ను జారీచేస్తారని ఆయన చెప్పారు. 2023 ఓటర్ల జాబితా వార్షిక సవరణలో భాగంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న ఓటరు నమోదు కార్యక్రమంలో 2023 సంవత్సరం ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబరు 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు వయస్సు పూర్తి చేసుకునే వారు ఓటరుగా నమోదు కావడానికి ముందస్తుగా దరఖాస్తు

(మిగతా 2లో)

## ముందు కంటైనర్లు.... ఆపై దుకాణాలు

### ఇది అగనంపూడి అక్రమార్కుల స్టైల్



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** పారిశ్రామిక వాడ ప్రాంతంలో అక్రమార్కుడు కొత్త పోకడలకు తెరతీస్తున్నారు. అధికారులకు చిక్క కుండా అక్రమణల పర్వాన్ని తెలివిగా కొనసాగిస్తున్నారు. సెలవు దినం వచ్చిందంటే చాలు వారు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉంటారు. ఆక్రమణ చేయాల్సిన ప్రాంతాన్ని ముందుగానే ఎంచుకుంటారు. గతంలో షెడ్లు ఏర్పాటు చేసి తరువాత అధికారులు ఆగ్రహానికి లోనయ్యే వారు. కానీ ఇప్పుడు తెలివిగా కంటైనర్లను ఏర్పాటు చేసి ఆక్రమణకు ఎవరి అడ్డు లేకుండా చూస్తున్నారు. తాజాగా ఇటువంటి ఆక్రమణ జరిగిన ప్రాంతాన్ని మీరే చూడండి.. అగనంపూడి

(మిగతా 2లో)

## గృహ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఏజెన్సీలో లబ్దిదారులందరూ గృహ నిర్మాణాలు ప్రారంభించేలా అధికారులు ప్రత్యేక ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐటీడీఏ పీవో రోణంకి క్రిష్ణ పేర్కొన్నారు. 11 మండలాల ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడి ఓలు, ఎటిడబ్ల్యూలు, ఎం. ఇ ఓలు, సిడిపిఓలు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఉపాధిహామీ అధికారులతో బుధవారం ఐటిడిఏ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు భరోసా, ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు, రహదారుల నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలలో జరుగుతున్న మన బడి నాడు నేడు పనులు, ఉపాధిహామీ పనులు, గృహ నిర్మాణాలు, జగనన్న స్వచ్ఛ సంకల్పం పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు ప్రభుత్వం రూ. 1లక్ష 80 వేలు చెల్లిస్తుందని, గిరిజన ప్రాంతంలో రూ.4 లక్షలు పెంచాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ముఖ్యమంత్రి పరిశీలనలో ఉందని కొంత మేరకు పెంచే అవకాశం ఉందని చెప్పారు. గృహ నిర్మాణాలకు భూమి సమస్యలుంటే తాహశీలార్లు పరిష్కరించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో ప్రతీ మండలంలో రోజుకు ఐదు వేల మంది కూలీలకు పనులు కల్పించాలని స్పష్టం చేసారు. ఎప్పటికప్పుడు లేబర్ మస్టర్ అప్డేడేషన్ చేయాలని ఎంపిడిఓలకు సూచించారు. ఉపాధి పథకంలో తిరస్కరించిన చెల్లింపులపై ఎపి ఓలు శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. రైతు భరోసా, అమ్మ ఒడి, సామాజిక పింఛన్లు లబ్దిదారులకు సక్రమంగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 15 వతేదీన భగవాన్ బిర్సాముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాని ఆదేశించారు. అదేవిధంగా 20 వతేదీన అన్ని సెక్రటేరియట్లలో స్వచ్ఛతా శిబిరాలు నిర్వహించాలని చెప్పారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 6 ఏళ్ల నుండి 14 ఏళ్ల

(మిగతా 2లో)

## 9 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్న మోదీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటనలో తొమ్మిది ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు తెలిపారు.

విశాఖ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటనలో తొమ్మిది ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు తెలిపారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ మోదీ పర్యటన సందర్భంగా ఇదే అజెండా అని.. వేరే అజండా ఏమీ లేదని అన్నారు. ఇవి కాకుండా.. ఎవరు ఏమైనా ప్రచారం చేసుకుంటే తమకు సంబంధం లేదన్నారు. రైల్వే జోన్ శంకుస్థాపన ఈ రోజు వరకు లేదని, అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే ప్రధాని వస్తున్నారని స్పష్టం చేశారు. చిన్న చిన్న విషయాలను రాజకీయం చేయొద్దన్నారు. అభివృద్ధి అజెండాగానే ప్రధాని మోదీ పర్యటన ఉంటుందని జీవీఎల్ స్పష్టం చేశారు.

విశాఖ, పెద్ద వాల్తేరులో షాపులు తొలగించడం దారుణమని జీవీఎల్ అన్నారు. బడా బాబులు ఆక్రమించుకున్నవాటిని కూడా అలాగే తొలగిస్తారా? అని ప్రశ్నించారు. నోటీసులు ఇవ్వకుండా షాపులు తొలగించడం సరికాదన్నారు. ప్రధాని సభ

(మిగతా 2లో)

## అనిల్ నీరుకొండ డెంటల్ కాలేజీ లో ఇంటర్నేషనల్ రేడియాలజీ డే




భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): అనిల్ నీరుకొండ డెంటల్ కాలేజ్‌లొ ఇంటర్నేషనల్ రేడియాలజీ డే సందర్భంగా మంగళవారం మరియు బుధవారం రేడియాలజీ డే దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీ కృష్ణా రెడ్డి గారు ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్ గారు,రేడియాలజీ విభాగ అధిపతి డాక్టర్ బదరి రామకృష్ణతో పాటు మిగతా సిబ్బంది పాల్గొన్నారు. OPG మరియు దంతాలు కు సంబందించిన రేడియాలజీ సేవలను వివరించారు ఈ కార్యక్రమం లో పలువురు దంత వైద్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శారదా కాలనీ రహదారి నిర్మాణాలను పరిశీలించిన కార్పొరేటర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జీవీఎంసీ పరిధిలోని 82 వ వార్డు శారదా కాలనీలో 37 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న రహదారులు, కాలువల నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ మందపాటి సునీత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు తో కలసి బుధవారం పరిశీలించారు. నిర్మాణానికి ఉపయోగిస్తున్న సామాగ్రిని తనికీ చేశారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా పనులు చేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. నిర్మాణ సమయంలో స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గైపూరి రాజు, కోన ఉమ, డొంక సత్తిబాబు, శారదా కాలనీ వాసులు, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రీ సర్వే పక్కాగా ఉండాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో చేపట్టిన భూముల రీసర్వే పక్కాగా ఉండాలని జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి అధికారులను ఆదేశించారు. మండలంలోని వారాడ గ్రామంలో జరుగుతున్న రీసర్వే పరిశీలించారు. అక్కడి రైతులతో ఆమె మాట్లాడారు. రీ సర్వే మూలంగా ఖచ్చితమైన సరిహద్దులు నిర్ణయింప బడతాయని చెప్పారు. కె. కోటపాడు మండల కార్యాలయం లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ చిన్న తప్పుకు కూడా అవకాశం ఇవ్వకుండా రీసర్వే చేయాలని విలేజ్ సర్వేయర్లు వీఆర్వోలను ఆదేశించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో తాసిల్దార్ జె.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం



పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఈ ఏడాది 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా అందరూ కృషి చెయ్యాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. అందుకు జిల్లా వ్యాప్తంగా 56 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ నుండి సంయుక్త కలెక్టర్, సబ్ కలెక్టర్లు, తహసిల్దార్లు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులుతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ రైతు ఎట్టి పరిస్థితిలలో ఒక్క ధాన్యం గింజ కూడా నష్టపోకుండా చూడాల్సిన భాద్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి రైతు మద్దతు ధర పొందాలన్నారు. సాదారణ రకం ధాన్యం క్వింటాల్ కు రూ. 2040లు, ఎ గ్రేడ్ రకం క్వింటాలుకు రూ.2060లు మద్దతు ధర నిర్ణయించటం జరిగిందన్నారు.

కాకినాడ, తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాల మిలర్లతో రైతు భరోషా కేంద్రాలను టై అప్ చేసి టాగింగ్ చేయాలన్నారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారులకు యూజర్ ఐడి, పాస్ వర్డ్ క్రియేట్ చేసి అందించాలని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గణేష్ కుమార్ ను ఆదేశించారు. ఎం.ఎ.ఓలు వాటిని దుర్వినియోగ పరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి, వ్యవసాయాధికారులకు తేమ శాతం నిర్ణయించటం, భరువు కొలవటం, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వాలని, రైతులతో సమావేశమై వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. మన జిల్లాలో మంచి నాణ్యమైన ధాన్యం లభిస్తున్నందున, మిల్లర్లకు ఒక బస్తాకు 600 గ్రాములు మించి సడలింపు ఇవ్వరాదని తద్వారా రైతు ఒక్క ధాన్యం గింజ కూడా నష్ట పోకుండా చూడాలని ఆదేశించారు. అవసరమైన గొనె సంచులు సేకరించుకోవాలని, ధాన్యం రవాణాకు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని రైతు భరోషా కేంద్రాలకు అవసరమైన ప్రచార సామగ్రి, ఫ్లెక్సీలు సరఫరా చేయాలన్నారు. నవంబర్ 15 నుండి ధాన్య%శీ% కొనుగోలు కేంద్రాలు సేకరణ ప్రారంభించాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్లు శుభం బన్సాల్, ఫర్మాన్ అహమ్మద్ ఖాన్, జిల్లా పౌర సరఫరాల అధికారి శివ ప్రసాద్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గణేష్ కుమార్, తహసిల్దార్లు, మండల వ్యవసాయాదికారులు తదితరులు పాల్గొన్నారు.

# 12 వ వార్డులో చెత్త ప్లాస్టిక్‌లపై అవగాహన



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12వ వార్డు లీలా సుందరయ్య నగర్ లో జోనల్ కమిషనర్ రాము , ఏసీపీ శాస్త్రి ప్రజలకు తడి ,పొడి , చెత్త లు ప్లాస్టిక్ నిషేధం, హెూం కంపోస్ట్ మీద ప్రజలకు అవగాహన కలిగించారు. శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్ ,ఎసిపి శాస్త్రి ఎ. ఈ అప్పాజీ,ఏపీడి గంగాధర్ శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు వార్డు సచివాలయం సెక్రెటరీ సెక్రెటరీస్ , వాలంటీర్స్, ఆర్పీ లు , 12 వ వార్డు వైసీపీ అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి , రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మంద రెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'డ్రామోజీ డాల్ఫిన్ హెూటల్ కట్టినప్పుడు నోరెందుకు లేవలేదు?'

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): టీడీపీ అధినేత చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మరోసారి మండిపడ్డారు. రాజధానిగా విశాఖపై టీడీపీ అక్కసు వెళ్లగక్కుతున్న తరుణంలో విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా.. 'ఉత్తరాంధ్రలో చంద్రంకు ఏం పని? వేల ఎకరాల ఆసామి గీతం మూర్తి ఎక్కడి నుంచి వచ్చాడు? వంగవీటి రంగా హంతకుడు వెలగపూడి విశాఖ ఎందుకొచ్చాడో చెప్పు. డ్రామోజీ డాల్ఫిన్ హెూటల్ కట్టినప్పుడు నోరెందుకు లేవలేదు? వీళ్లంతా మిడతల దండులా వచ్చి విశాఖలో 80% భూములు ఆక్రమిస్తే 'కమ్మ'గా ఉందర్రా కూనా?. ముసలి చంద్రం నాయుడు, ఆయన దొంగల ముఠా కళ్లన్నీ విశాఖ వనరుల మీదనే. పేదలు వలస పోతుంటే ఆనందించారు. పరిశ్రమలు పెడతామని వస్తే బాబు అమరావతికి రమ్మనేవాడు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు ఆయన హయాంలోనే బీజం పడింది. రక్షకులెవరో, భక్షకులేవరో ప్రజలకు తెలుసు' అంటూ కామెంట్స్ చేశారు. ముసలి చంద్రం నాయుడు, ఆయన దొంగల ముఠా కళ్లన్నీ విశాఖ వనరుల మీదనే. పేదలు వలస పోతుంటే ఆనందించారు. పరిశ్రమలు పెడతామని వస్తే బాబు అమరావతికి రమ్మనేవాడు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు ఆయన హయాంలోనే బీజం పడింది. రక్షకులెవరో, భక్షకులేవరో ప్రజలకు తెలుసు.

## అయ్యన్నపాత్రుడికి ఏపీ హైకోర్టు లో భారీ ఊరట

అమరావతి: మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడికి ఏపీ హైకోర్టు లో భారీ ఊరట లభించింది. పది సంవత్సరాల పైన శిక్ష పడే సెక్షన్ 467 ఈ కేసులో వర్తించదని కీలక తీర్పును హైకోర్టు వెలువరించింది. ప్రాథమిక అంశాలను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయానికి వచ్చామని కోర్టు చెప్పింది. జలవనరుల శాఖ అధికారులు ఇచ్చిన ఎన్‌ఓసీ.. విలువైన పత్రాల నిర్వచనం కిందకు రాదని హైకోర్టు స్పష్టం చేసింది. అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శక సూత్రాల ప్రకారం నడుచుకోవాలని సీఐడీకి ఆదేశాలు జారీ చేసింది. సీఆర్‌పీసీలోని 41 ఏ కింద అయ్యన్నపాత్రుడికి నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలిచ్చింది. సిఐడీ విచారణ జరుపుకోవచ్చని హైకోర్టు పేర్కొంది. అయ్యన్నపాత్రుడిపై సిఐడీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలని ఆయన తరుపు న్యాయవాది వీవీ సతీష్ హైకోర్టును ఆశ్రయించారు. గత వారం ప్రభుత్వం, అయ్యన్నపాత్రుడు తరపు న్యాయవాదుల వాదనలను విన్న అనంతరం తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈ రోజు అయ్యన్నపాత్రుడి కేసులో ఐపీసీలోని సెక్షన్ 467 వర్తించదని కోర్టు స్పష్టం చేసింది.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ముందు కంటైనర్లు.... ఆపై దుకాణాలు





జాతీయ రహదారి నుంచి గల్లవానిపాలెం కు వెళ్లే రోడ్డు పక్కనే రాత్రికి రాత్రి కంటైనర్లు వెలిశాయి. ఆదివారం సెలవు దినం కావడం శనివారం రాత్రి వీటిని హడావిడిగా ఏర్పాటు చేశారు. వాస్తవానికి ఈ రహదారి విస్తరణకు ఎప్పటికీ అధికారులు ప్రణాళికలు రచించారు. దీంట్లో భాగంగా రహదారి పక్కన ఇటువంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం లేదు. అందుకే సదరు ఆక్రమణదారులు తెలివిగా శనివారం రాత్రి కంటైనర్లు తెచ్చిపెట్టి తమ పంతాన్ని నెగ్గించుకున్నారు. వాస్తవానికి మూడు సంవత్సరాల క్రితం ఇదే ప్రాంతంలో షెడ్లు నిర్మించి నా ఆక్రమణదారులు అప్పట్లో అధికారులు ఆగ్రహానికి గురయ్యారు. జీవీఎంసీ అధికారులు తరువాత ఆ షెడ్లను ధ్వంసం చేసి తొలగించారు. అప్పటినుంచి అదోని కోసం ఎదురుచూస్తున్న ఆక్రమణదారులు శనివారం రాత్రికి రాత్రి ఇలా కంటైనర్లు ఏర్పాటు చేసి తమ పథకాన్ని అమలు చేశారు. దీనికి జీవీఎంసీ లో ఉన్న ఒక ఉద్యోగి వెనక ఉండి కథను నడిపించినట్టు విశ్వసనీయంగా తెలుస్తుంది. ఇలా కంటైనర్లు ఏర్పాటు చేసి వాటిల్లో దుకాణాలు నిర్వహించడం ఇప్పటి తాజా ట్రెండ్. ఈ ట్రెండ్ కొనసాగింపులోనే శనివారం రాత్రి ఈ రహదారిలో రెండు కంటైనర్లు వెలిశాయి. మరిప్పుడు అధికారులు వేడుక చూస్తారా వాటిని తొలగిస్తారనేది వేచి చూద్దాం.

### ప్రధాని వచ్చే మార్గాన్ని మరింత ఆకర్షనీయంగా తీర్చిదిద్దండి

ఆర్ జివి కృష్ణ, సింహాచలం, మల్లయ్య నాయుడు, పర్యవేక్షక ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీర్లు,, ఎఎంఓహెచ్ లు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

### 50వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్

అవివాహిత మహిళలను కూడా చేర్చారు. దీనివల్ల అవివాహిత మహిళలు అధికారికంగా గర్భస్రావం చేయించుకోవడానికి అవకాశం ఏర్పడింది.

**తండ్రీకొడుకులు సీజేఐలు కావడం ఓ రికార్డు**

జస్టిస్ డీవై చంద్రచూడ్ తండ్రి దివంగత జస్టిస్ వైవీ చంద్రచూడ్ కూడా భారత దేశ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. వైవీ చంద్రచూడ్ సుదీర్ఘ కాలం సీజేఐగా సేవలందించి, రికార్డు సృష్టించారు. ఏడేళ్ళపాటు ఆయన సీజేఐగా పని చేశారు. తండ్రీకొడుకులు సీజేఐలు కావడం ఓ రికార్డు. అయితే తన తండ్రి ఇచ్చిన తీర్పులను డీవై చంద్రచూడ్ రెండుసార్లు తోసిపుచ్చడం విశేషం.

### ఉక్కు ఉద్యోగులను పట్టించుకోని ప్రధాని

పారేస్తారు.. ఇదే దేశంలో మహాత్మా గాంధీ నిరసన తెలిపిన తీరు పరిశీలిస్తే సత్యం ధర్మం తో పాటు అహింస మార్గాలలో తమ ఆవేదన వ్యక్తం చేయొచ్చని చెప్పిన తెలియజేసిన ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావులే ఇప్పుడు దేశ రాజకీయాల్లో కీలకంగా ఉన్నారు కానీ వారు ఎవరికి ఇవన్నీ నచ్చవు. ఎందుకంటే ఇప్పుడు బ్రిటిష్ పాలకులు అధికారంలో లేరు. వారి మీద పోరాడిన నల్ల జాతిలో ఉన్నారు. కానీ వీరు నిరసనలు ఒప్పుకోరు. పంజాబీ రైతులను తొక్కి పట్టిన ఇదే పెద్ద మనుషులు ఇప్పుడు స్టీల్ ప్లాంట్ కార్మికులను కూడా అణచివేసి కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేయాలని చూస్తున్నారు. అందుకే ఇక్కడ విశాఖ పోలీసులే కాదు కావాలంటే అదనపు బలగాలని తీసుకువచ్చి మరి విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులను వారు చేపడుతున్న నిరసనను అనగా తొక్క గలరు. అటువంటి పరిణామాలు ఎదురవుతాయా? ప్రధానమంత్రి మోడీ నిజంగానే ప్రజాస్వామ్యానికి గౌరవం ఇస్తారా?

లేదా రాజ్యాధికారంతో అహంతో వారి నిరసనను వారి ఆవేదనను అనగా తొక్కుతారా వేచి చూడాల్సిందే..

### ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలి

సమర్పించవచ్చని ఆయన సూచించారు. యువకులు ఫారం -6 నింపి ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందని తెలిపారు. ఎన్నికల ఓటరు ముసాయిదా తయారుకానున్న దృష్ట్యా అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని అన్నారు. బూత్ లెవెల్ లో మరియు వెబ్సైట్ nvsp.in లేదా ceoandhra.nic.in మరియు voter help line mobile app ద్వారా ఆన్ లైన్ లో ఓటుహక్కు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని, ప్రతిఒక్కరు ఓటును వినియోగించుకొని ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థులు వారి కుటుంబాలలోని వారికి, వారి ఇంటి పరిసరాలలోని వారికి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలన్నారు.

ఓటరు నమోదు అవగాహన ర్యాలీని కె.డి.పి.ఎం .హైస్కూలునుండి సాయిబాబా గుడి వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి ఈశ్వరరావు, డిప్యూటీ డి.ఇ.ఒ. గౌరీశంకర్, వి.ఎం.ఆర్.డి.ఎ. ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, సీతమ్మధార, మహారాణిపేట తహశీల్దార్లు, జిల్లా క్రీడల అదికారి సూర్యారావు, రెవిన్యూ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, కె.డి.పి.ఎం .హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

### గృహ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి

వయస్సు కలిగిన పిల్లలను బడి లో చేర్పించాలని అన్నారు.

ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ, డి ఇ ఓ డా.పి. రమేష్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి వి ఆర్ ఎం రాజు, పంచాయతీ రాజ్ ఇ ఇ కొండయ్య పడాల్, పిఐయు ఇఇ కె. లావణ్య కుమార్, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, డి ఎల్ పి ఓ పి ఎస్ కుమార్, ఉపాధి హామీ ఎపిడి జె. గిరిబాబు, ఎటిడబ్ల్యూ ఓ ఎల్.రజని, ఎం. ఇ ఓ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

### 9 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్న మోదీ

సందర్భంగా చెట్లను తొలగించినట్లు తెలిసిందని.. వాటి స్థానంలో లక్ష మొక్కలు నాటుతామన్నారు. కేంద్రం ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం వాటాను తక్షణమే ఇవ్వాలని జీవీఎల్ డిమాండ్ చేశారు.

**పంచాంగం**

గురువారం 10-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

| | |
|---|---|
| తిథి | : బ. విదియ సా. 06.36 |
| నక్షత్రం | : రోహిణి సా. 05.07 |
| వర్జ్యం | : రా. 08.27 ల 10.10 |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## అనంతగిరి కాఫీకి ప్రత్యేక బ్రాండ్




అనంతగిరి: విదేశీయులను సైతం ఆకర్షిస్తున్న అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి కాఫీకి అహెూ కాఫీ బ్రాండ్‌గా నామకరణం చేశారు. దీని లోగోను ఎంపీపీ నీలవేణి, ఎంపీడీఓ శ్రీహర్షిత్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. అరకు, అనంతగిరి కాఫీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. దీనికి మరింత పేరు తీసుకురావాలనే ఉద్దేశంతో కాఫీ రైతులందర్నీ ఏకం చేసి సొసైటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీని ద్వారా రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. సర్పంచి సింహాద్రి, కోఆప్షన్ సభ్యుడు మదీనా తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ టౌన్ ప్లానింగ్ దినోత్సవం సందర్భంగా సిబ్బందిని అభినందించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్లానింగ్ సిబ్బంది వారి విధులపట్ల అంకిత బావంతో పనిచేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ టౌన్ ప్లానింగ్ డే సందర్భంగా జివిఎంసి ప్రధాన కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారి సురేష్, ఇతర ప్లానింగ్ అధికారులకు కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ప్రకారం ముందుచూపుతో వ్యవహరించి ప్లానులు ఇవ్వడంతో పాటు, ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా చూడవలసిన బాధ్యత టౌన్ ప్లానింగ్ అధికారులదేనని తెలిపారు. నగరంలో ప్రతి కట్టడంనకు ప్లానింగ్ లేనిదే దానికి మనుగడ ఉండదని, ప్లానింగ్ లేని బిల్డింగులు ప్రమాదాలకు గురి అవ్వడం జురుగుతుండడం మనం చూస్తున్నామన్నారు. నగరంలో చాలా వరకు అనధికార కట్టడాలను టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిర్మూలించాలని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఇకపై ప్లానింగ్ అధికారులు వారి విదులపట్ల నిబద్దతతో పని చేయాలని ఆదేశించారు.

## 52 డ్రమ్ముల బెల్లపు ఊట ధ్వంసం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): హుకుంపేట మండలం రాత్రుల పుట్ట శివారు పోలీసులు దాడి చేసి 52 ప్లాస్టిక్ డ్రమ్ములతో ఉన్న పదివేల నాలుగు వందల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అదనపు ఎస్పీ (పరిపాలన), జాయింట్ డైరెక్టర్ సెబ్ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సుంకరింటెండెంట్ డి వి జి రాజు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పాడేరు సిబ్బంది, డివిజనల్ టాస్క్ ఫోర్స్ పాడేరు సిబ్బంది. స్టేషన్, మరియు హుకుంపేట పోలీసు సిబ్బంది స్పెషల్

పార్టీ పోలీసు సంయుక్తంగా కలిసి ఈ దాడులు నిర్వహించారు. బెల్లపు ఊట యొక్క స్వంత దారుడైన ఒక అనుమానిత వ్యక్తిని గుర్తించి అతనిపై కేసు నమోదు చేయడమైనది. గ్రామంలో నాటు సారాయి నిర్మూలనపై అవగాహన సదస్సును జరిపి వారితో ఇటువంటి నేరపూరిత కార్యక్రమాలు చేపట్టిన యెడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెల్పిడమైనది.

విశాఖ సమాచారమ్

గురువారం 10-11-2022

# ధర్మ సూక్ష్మం

ఇద్దరు వ్యక్తులు కాలక్షేపానికి ఊర్లో ఉన్న గుడి దగ్గర కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. అప్పటికి కాస్త చీకటి పడుతోంది. కొంచెం మబ్బుకూడా పట్టింది.

ఇంతలో అక్కడికి మరో వ్యక్తి వచ్చాడు. మీఇద్దరితో పాటు నేను మీతో కూర్చోవచ్చా అని అడిగాడు. అందుకు ఆ ఇద్దరు అదేం భాగ్యం ఈ చోటు మాదికాదు, మేము కూడా కాలక్షేపానికే కూర్చున్నాం నువ్వు కూడా కూర్చోమన్నారు. ముగ్గురు కూర్చుని కబుర్లలో పడ్డారు. ఇంతలో గాలి వాన మొదలయ్యింది.

వాళ్లు ఇక అక్కడ నుంచి వెళ్లిపోలేకపోయారు.

ఇంతలో మూడో వ్యక్తికి ఆకలేసింది. అదే విషయం మిగిలిన ఇద్దరితో చెప్పాడు. మేము కూడా అదే ఆలోచిస్తున్నాం లిఅతడి దగ్గర మూడు నాదగ్గర ఐదు రొట్టెలు న్నాయి ఇవే అందరం పంచుకొని తిందాం అని రెండో వ్యక్తి అన్నాడు.

కానీ ఎనిమిది రొట్టెలను ముగ్గురు సమానంగా పంచుకోవడం ఎలా అన్న ప్రశ్న ఉత్పన్నమైంది.

అందుకు మూడో వ్యక్తి ఒక ఉపాయం చెప్పాడు. మొత్తం ఎనిమిది రొట్టెలను మూడు మూడు ముక్కలుగా చేద్దాం అప్పుడు వచ్చిన ఇరవైనాలుగు ముక్కలను ముగ్గురం సమానంగా తిందాం అని అంటాడు.

అది అందరికి సబబుగా తోచి ఎనిమిది రొట్టెలను మూడు మూడు ముక్కలుగా చేసి తలా ఎనిమిది ముక్కలు తిని ఆకలి తీర్చుకొని నిద్రపోతారు.

తెల్లవారి లేచిన తర్వాత మూడో వ్యక్తి వెళ్లిపోబోతూ మీరు రాత్రి నాకు తోడుగా ఉండటమే కాకుండా నాకు మీ రొట్టెలు పెట్టి ఆకలి కూడా తీర్చారు. మీకు చాలా కృతజ్ఞతలు.

నా దగ్గరున్న ఎనిమిది బంగారు నాణాలు మీకు ఇస్తాను. మీరిద్దరూ తీసుకోండి అని చెప్పి ఎనిమిది బంగారు నాణాలు ఇచ్చి వెళ్లిపోతాడు.

అతడు వెళ్లిపోయాక మొదటి వ్యక్తి నా నాలుగు బంగారు నాణాలు నాకిస్తే నేను వెళ్లిపోతాను అంటాడు రెండో వాడితో.

అయితే రెండో వ్యక్తి నీవి మూడు రొట్టెలే నావి ఐదు రొట్టెలు కాబట్టి, లెక్క ప్రకారం నాకు ఐదు బంగారు నాణాలు, నీకు మూడు బంగారు నాణాలు చెందుతాయి అని అంటాడు.

ఇలా వీళ్లిద్దరి మధ్య వివాదం మొదలవుతుంది.

ఈ చిక్కు తీర్చుకోడానికి ఇద్దరు రచ్చబండకెక్కుతారు.

అక్కడ న్యాయాధికారి మొత్తం కథ విని బంగారు నాణాలు తన దగ్గర పెట్టమని చెప్పి తీర్పు తెల్లవారికి వాయిదా వేస్తాడు.

రాత్రి పడుకున్న తర్వాత న్యాయాధికారి కలలో దేవుడు కనిపించిలి ఏం తీర్పు చెప్పబోతు న్నావని అడుగుతాడు.

నాకు రెండో వాడు చెబుతున్నదే న్యాయంగా తోస్తున్నది అని అంటాడు.

అందుకు దేవుడు నవ్వేసి నువ్వు కథ సరిగా విన్నావా అని అడిగి మూడు రొట్టెలు ఇచ్చిన వాడికి న్యాయంగా ఒక్క బంగారు నాణెం మాత్రమే ఇవ్వాలి అని అంటాడు.

న్యాయాధికారి అదెలా అని అడుగుతాడు.

ఎలాంగంటే మొదటి వాడి దగ్గర ఉన్నవి మూడు రొట్టెలు వాటిని అతడు 9 ముక్కలు చేశాడు.

రెండో వాడి దగ్గర ఉన్నవి ఐదు రొట్టెలు వాటిని అతడు 15 ముక్కలు చేశాడు.

అయితే మొదటి వాడు వాడి రొట్టెల్లోని 9 ముక్కల్లో 8 అతడే తినేశాడు.

కానీ రెండో వాడు తన 15 ముక్కల్లో 7 ముక్కలు మూడో వాడికి పెట్టాడు.

కాబట్టి, ఏడు నాణాలు రెండో వాడికి చెందాలి ఇదే నాలెక్క, ఇదే న్యాయం కూడా అని తేల్చేశాడు.

తెల్లవారి న్యాయాధికారి ఇదే తీర్పు చెప్పాడు.

అది విని మొదటి వాడు ఇతడే నయం 3 నాణాలు ఇస్తానన్నాడు మీరు ఒక్కటే ఇస్తున్నారులి అని వాపోయాడు.

అది విని న్యాయాధికారి అతడికి ఒకటే ఎలా చెందుతుందో వివరించాడు.

దీన్ని బట్టి అర్థం అయ్యిందేమి టంటే - మనం వేసుకునే లెక్కలు వేరు, దేవుడి లెక్కలు వేరు.

మనదగ్గర ఉన్నదాంట్లో మనం ఎంత ఇతరులతో పంచుకోగలుగు తున్నా మన్నదే దేవుడు పరిగణ లోకి తీసుకుంటాడు. కాబట్టి, దానం చేయండి. దానం చేయడం - మీ బాధ్యత గా గుర్తించండి.

# శ్రీశ్రీశ్రీ రాధా కృష్ణ మహోత్సవాల్లో పాల్గొన్న అవంతి, కావూరి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి సాగర తీరంలో శ్రీ రాదా కృష్ణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిలుగా విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు .ముత్తంశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కావూరి నాగేశ్వరరావు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల, విచ్చేసి మహోత్సవాలలో పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా అవంతి యాదవ సోదర సోదరీమణులకు రాదా కృష్ణ మహోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ యాదవుల కుల దైవం అయిన శ్రీరాధ కృష్ణ భగవానుని మహోత్సవాలలో పాల్గొని ఆశీస్సులు పొందుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా ఎక్కడెక్కడో ఉన్న వారందరూ ఒకే చోట చేరి మహోత్సవ సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందని భీమిలి బీచ్ లో ఎటూ చూసినా సాంప్రదాయ నృత్యాలతో అంబరాన్ని తాకిన సంబరాలు గా తలపిస్తుందని, శ్రీ రాధాకృష్ణ మహోత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించడం హర్షించదగిన విషయం అని మరువలేని రోజనని అన్నారు. పిలిచిన వెంటనే తమ ఆహ్వానం మన్నించి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు కి కావూరి నాగేశ్వరరావుకి మహోత్సవ నిర్వాహకులు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్, విశాఖ జిల్లా అగ్రి ఎడ్వైజరీ కమిటి చైర్మన్ దాట్ల పెదబాబు, భీమిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, కార్పోరేటర్ - వార్డు ఇంచార్జ్ లు, వార్డు ప్రెసిడెంట్ లు ఆయా పదవుల్లో ఉన్న వారు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలు కృష్ణ భగవానుని భక్తులు పాల్గొన్నారు.

# జగన్ తోనే సుపరిపాలన సాధ్యం



పాడేరు, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ లో గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సుపరిపాలన సాధ్యమని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు మండలం తుంపాడు గ్రామ సచివాలయం పరిధిలోని గొరైల గొంది, జి.కొత్తూరు, రాముల పుట్టు, కుజ్జలి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభలు లిశ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని గడపగడపకు తిరుగుతూ ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వం ఈ మూడేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి తలుపు తడుతూ ఆయా లబ్ధిదారులు సంక్షేమ పథకాల ద్వారా పొందినటువంటి డబ్బులను ఏ విధంగా ఉపయోగించుకొని ఉపాధి పొందారన్న విషయాలపై ఆరా తీశారు. ఇప్పటివరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వ్యక్తులతో మాట్లాడుతూ ఈ పథకాలు ఏ విధంగా పొందాలన్న దానిమీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 270 గడపలను శాసనసభ్యులు లిశ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఎప్పుడూ చూడనటువంటి సుపరిపాలన గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వల్లే చూడగలుగుతున్నామని ఆమె చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎన్నికల్లో ఏదైతే హామీ ఇచ్చారో ఆ హామీలన్నీ నేడు 98% హామీలను అమలు చేశారని ఆమె పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో రూ.500 కోట్ల మెడికల్ కళాశాల, ఐటిడిఏ పరిధిలో ఉన్నటువంటి ప్రతి హాస్పిటల్ ని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా మార్చే ప్రక్రియ జరుగుతుందని అది త్వరలోనే పూర్తికానుందని లిభాగ్యలక్ష్మి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ప్రాంతాలు, మతాలు, కులాలు, రాజకీయాలు చూడకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల అమలు చేస్తున్నటువంటి ఏకైక వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని లిభాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గబ్బడ చిట్టిబాబు, స్థానిక ఎంపీటీసీ కుంతూరు నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ కూతంగి సూరిబాబు, ఎంపీపీ సొనారి రత్నాలమ్మ, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, సర్పంచ్ లు సీదరి రాంబాబు, వనుగు బసవన్నదొర, కుర్రబోయిన సన్నిబాబు, బోయిన చిట్టి బాబు, గొల్లూరి నీలకంఠం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, మినుములూరు కన్నాపాత్రుడు, సిరగం దశమూర్తి , గబ్బాడ రాజారావు, కొట్టగొల్లి నాగేంద్ర, తామర నారాయణ, గెమ్మెలి రామ కొండలరావు, మడవ లక్ష్మీ నాయుడు, కూంతూరు కొండబాబు, అల్లాడ నాగేష్, కొల్లూరు లోవరాజు, వంతల బొంజు బాబు, ఎస్వి రమణ, మువ్వల మీనా, మహిళ నాయకులు గల్లంకి లక్ష్మి కొండమ్మ, బాడంగి సూర్యకళ, లకే సత్యవతి, గంగతల్లి కురుపా, ఊర్వశి రాణి తదితరులు పాల్గొన్నారు.

# సందేశాత్మక చిత్రాలకు నిరంతరం ఆదరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమాజానికి ఉపయోగపడే సందేశాత్మక చిత్రాలకు ప్రజల నుంచి నిరంతరం ఆధరణ లభిస్తుందని అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అన్నారు. పౌరగ్రంథాలయంలో ఎవే ఐడెంటిటి లఘుచిత్రాన్ని ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు. అనంతరం లఘుచిత్రాన్ని ప్రేక్షకుల కోసం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జీరో బడ్జెట్ తో లఘు చిత్రాలు తీసేందుకు యువత ప్రయత్నించడం, అందులో విజయం సాధించడం అభినందనీయమన్నారు. ప్రతీ ఒక్కరూ తమ గుర్తింపు కోసం సమాజానికి ఏదో ఒక రీతిలో సేవలందించాలన్నారు. అప్పుడే సమాజం నుంచి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. మానవ మేధోసంపత్తిని మించిందిలేదన్నారు. పెద్ద చిత్రాలకు దీటుగా లఘు చిత్రాలు కూడా అనేక ఫ్లాట్ ఫామ్ లపై విజయాలు సాధిస్తున్నాయన్నారు. విశాఖ అందాలకు నెలవని కాబట్టి తక్కువ బడ్జెట్ తోనే ఇక్కడ మంచి సినిమాలు తీసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ చిత్రంలో హీరో చందు, హీరోయిన్ సౌమ్యాశెట్టి అద్భుతంగా నటించారని కొనియాడారు. చిత్ర దర్శకుడు రామ్ గోపాల్ రత్నం అద్భుతంగా చిత్రాన్ని తెరకెక్కించారన్నారు. విశాఖ ఫిల్మ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు నరవప్రకాశరావు, రచయిత సతివాడ శ్రీకాంత్ లు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ టెక్నాలజీపై ఆదారపడకుండా సొంతంగా ఆలోచించి ముందుకు సాగినప్పుడు అన్నింటా మేలు జరుగుతుందనడానికి ఈ చిత్రం దోహదపడుతుందన్నారు. సాంకేతికను ఎంత వరకు ఉపయోగించుకోవాలన్నది అంత వరకే పరిమితం చేయాలన్నారు. తమకు సహకరించిన వారందరికి నిర్మాత రత్నకుమార్ , హీరో చందు, దర్శకులు, చిత్ర యూనిట్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లఘు చిత్రాల దర్శకుడు సనారా వంశీతో పాటు అతిధులందరిని రామ్ గోపాల్ రత్నం ఘనంగా సత్కరించారు.

# స్టీల్ ప్లాంటు రక్షకులను అరెస్టులు చేయడం అమానుషం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అనేక త్యాగాలతో సాధించుకున్న వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను స్టాటజిక్ సేల్ పేరుమీద కేంద్ర బిజెపి ప్రభుత్వం 100% అమ్మకానికి పెట్టింది. ఈద్రోహ పూరిత చర్యకు నిరసనగా గత 636 రోజుల నుండి ఉద్యమం జరుగుతోంది. స్టీల్‌ప్లాంటు కార్మికులతో పాటు అన్ని తరగతుల ప్రజానీకం ఈ ఉద్యమంలో భాగస్వాములుగా వున్నారు. అయినా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోలేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అఖిలపక్ష రాజకీయ పార్టీలను ఐక్యంగా ప్రధాని వద్దకు తీసుకుపోయి ఒత్తిడి చేసి ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి నెట్టించాలని రాష్ట్ర ప్రజల వాంఛ. దీనిని ఇంత వరకు రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం నెరవేర్చడం లేదు. ఇపుడు ప్రధాని నేరుగా ఈనెల 11, 12 తేదీల్లో విశాఖ వస్తున్నారు. ఇప్పటికైనా స్టీల్‌ప్లాంటు అమ్మకం ఆపించే ప్రకటన ప్రధాని ద్వారా ముఖ్యమంత్రి చేయించాలి. ఇది ఒక సదవకాశం. అఖిలపక్ష పార్టీలను, కార్మిక, ప్రజా సంఘాల నాయకులను ప్రధాని వద్దకు తీసుకువెళ్లి ఒత్తిడి పెంచాలి. దీనికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మికోద్యమంపై ప్రజా సంఘాల జెఎసిల నిరసన ప్రదర్శనలకు పోలీసు అనుమతులివ్వడం లేదు. నేడు కూర్మన్నపాలెం నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ఉక్కు పరిరక్షణ పోరట కమిటీ నిర్వహించ తలపెట్టిన బైక్‌ర్యాలీని భగ్నం చేసారు. పాదయాత్రగా వెళ్లిన వారిని గాజువాక పోలీస్ స్టేషన్ వద్ద అడ్డగించి 200మందిని అరెస్టులు చేసి స్టేషన్‌లో నిర్బందించారు. ప్రభుత్వ చర్య ప్లాంటు అమ్మాలనుకుంటున్న మోడీ ప్రభుత్వానికి ఊడిగం చేయడం తప్ప ప్రజల ప్రయోజనాలకు ఉపయోగపడేది కాదు. ఉద్యమాన్ని బలహీన పరచే కుట్ర ఇది. సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ అక్రమ అరెస్టులను, ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నది. స్టీల్‌ప్లాంటు రక్షకులపై నిర్బందించి, ప్లాంటును అమ్మాలనే బిజెపి ప్రభుత్వ పక్షాన నిలుస్తారో - ప్రధాని చేత స్టీల్‌ప్లాంటు అమ్మకం నిలుపుదల ప్రకటన చేయించి ప్రజల పక్షాన నిలుస్తారో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెల్చుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది.

# బ్యాంకు ఉద్యోగుల బదిలీలను నిరసిస్తూ నిరసన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఉడ్ పేట శాఖ వద్ద బ్యాంకు ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక విధానం వలన బ్యాంకుల ప్రైవేటీకరణ, బ్యాంకు ఉద్యోగుల ఆకస్మిక బదిలీలను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ




కార్యక్రమంలో బ్యాంకు యూనియన్ లీడర్ కాంద్రేగుల హరికృష్ణ ,హర్షత్ ,నాగ ప్రసన్న , సౌమ్య ,శ్రీనివాసరావు ,రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవలస కాటేజీలు నిర్మాణం వేగవంతం



అరకులోయ, (విశాఖ సమాచారమ్): మండలంలోని కొత్తవలస ఫారంలో నిర్మిస్తున్న కాటేజీలు నిర్మాణం ఈ నెలాఖరునాటికి పూర్తి చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆర్. గోపాల కృష్ణ అదేశించారు. కొత్తవలస ఫారంలో కాటేజీలు నిర్మాణం పనులు పరిశీలించారు. ఔషద మొక్కలు పార్కు పనులు వచ్చే నెలాఖరునాటికి పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకుని రావాలని అదేశించారు. మడగడ వ్యూపాయింట్ ను పరిశీలించారు. భౌగోళిక స్వరూపం మారకుండా పర్యాటకులకు ఆహ్లాదం కలిగించే విధంగా వ్యూపాయింట్ అభివృద్ధి చేయాలని ఎం.పి.డి. ఓ పంచాయతీ సెక్రటరీ ని అదేశించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ కె. వేణుగోపాల్, మ్యూజియం మేనేజర్, మురళి, ఎంపిడివో తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ నీరుకొండ హాస్పిటల్‌లో అంతర్జాతీయ రేడియాలజి డే



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ రేడియాలజీ డే సందర్భంగా సంగివలస అనీల్ నీరుకొండ హాస్పిటల్ డాక్టర్ ఎల్లాప్రగడ కళావేదికలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కన్సల్టెంట్ వెన్స్ నల్ రేడియాలజిస్ట్ డాక్టర్ రాజేష్ పూసర్ల విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన ఇంటర్ వెన్స్ నల్ రేడియాలజీ యొక్క ప్రయోజనాలు, వాటి ప్రాముఖ్యత గురించి తెలిపారు. జనరల్ మేనేజర్ గణేష్ మాట్లాడుతూ హాస్పిటల్ లో ఉన్న రేడియాలజీ సర్వీస్ లు అయిన సిటీ ఎం ఆర్ఐ,మెమోగ్రఫీ,అల్ట్రాసౌండ్ ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ రాధా మాధవ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ ఫంగస్‌తో బాధపడుతున్న వ్యక్తికి 50 వేల సాయం



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): బ్లాక్ ఫంగస్‌తో బాధపడుతున్న వ్యక్తికి జీవీఎంసీ 11వ వార్డు వైసీపీ కార్యకర్తలు అండగా నిలిచారు. మేమున్నామంటూ తలోచేయి వేసుకుని రూ.50వేల ఆర్థిక సాయాన్ని పోగు చేసుకున్నారు. 11వ వార్డుకు చెందిన వైసీపీ కార్యకర్త విజయ్‌కుమార్‌కు ఫంగస్ సోకి కొన్నాళ్లగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన్ను అన్ని విధాలా ఆదుకుంటామని సహచర కార్యకర్తలు హామీ ఇచ్చారు. బుధవారం ఆ వార్డు వైసీపీ కార్యాలయంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి చేతుల మీదుగా రూ.50వేల చెక్కును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యకర్తలు చూపిన చొరవను మేయర్ అభినందించారు. విజయ్‌కుమార్ తొందరగా కోలుకోవాలని దేవుడ్ని ప్రార్థించారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత గొలగాని శ్రీనివాసరావు,11వవార్డు వైసిపి అధ్యక్షులు సత్యనారాయణ ,వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బోనీ శ్రీనివాసురావు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జంగా కృష్ణ మూర్తికి సత్కారం



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): శాసన మండలి ప్రభుత్వ విప్, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు జంగా కృష్ణ మూర్తి కి రాష్ట్ర బీసీ కార్యాలయం చిన్న వాల్తేర్ లో నగర బీసీ అధ్యక్షులు సత్యాల సాగరిక ఆధ్వర్యంలో సన్మానం చేసారు .ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర పక్కి దివాకర్ ,రాము , పాత్రుడు , వార్డు బీసీ ప్రెసిడెంట్లు సత్యాల వెంకట్, టి. శ్రీనివాస్, ప్రకాష్, వల్లి శ్రీనివాస్ యేసు రత్నం , టి రవికుమార్, కే ఢిల్లీ రావు, బి. శత్రువు, డి. బాపూజీ మారిశెట్టి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో ఘనంగా న్యాయ సేవా దినోత్సవం




**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పట్టణం కోర్టుల ఆవరణలో న్యాయ సేవా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ కె.మాధవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలు పై అవగాహన కలిగి ఉండటంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కార వేదిక లోక్ అదాలత్ ను ఉపయోగించు కోవాలన్నారు.ఏళ్ల తరబడి కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులు ఇరు పక్షాలు రాజీ మార్గం ద్వారా రాజ మార్గం చేసుకుని పరిష్కరించుకోవాలన్నారు. కాలం తో పాటు సమయం కూడా ఆదా అయ్యి మనసుకి ప్రశాంతత కలుగుతుంది అన్నారు. బడుగు బలహీన వర్గాల వార్కి మండల న్యాయ సాధికారత సంస్థ ద్వారా ఉచిత న్యాయం పొందవచ్చు అన్నారు. అనంతరం న్యాయ వాదులు తో కోర్టు నుండి ఆర్ టి సి కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.సుధారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మెరుగు రాజారావు, జిల్లా కోర్టుల ఏ.పి.పి.ఆనిశెట్టి కాశీ విశ్వనాధ్ రెడ్డి,ఏ.జి.పి.సాకా నాగేశ్వరరావు, న్యాయ వాదులు కె.ఎస్.ఆర్.బాస్కర రావు,ఎస్.ఎం.అలీ,బత్తిన లక్ష్మణ దొర, బంగారు రామకృష్ణ, బాదం ఈశ్వర బాబు, ముమ్మిడి శ్రీనివాస్, కొత్త సురేష్,రమేష్ బాబు తదితర కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## 12 న బహిరంగ సభను విజయవంతం చేయండి : అక్కరమాని



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గం కార్యాలయం వద్ద ఈనెల 12న జరగనున్న బహిరంగ సభకు సంబంధించి విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కార్యక్రమ పరిశీలకులు రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య, ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ బహిరంగ సభకు తూర్పు నియోజకవర్గం నుంచి అత్యధిక జనాభాను తీసుకురావాలని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుస్వామి అకెళ్ల పుట్టినరోజు వేడుకలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ అయ్యప్పస్వామి ఉపాసకులు పూజ్యులు అకేళ్ల నరసింహామూర్తి గురుస్వామి 61 వ జన్మదినోత్సవము సందర్భంగా గురుస్వామి శిష్య బృందం వారి స్వగృహంలో జన్మదిన వేడుకలును శ్రీ మణికంఠ స్వీట్స్ అధినేత నాగరాజు గురుస్వామి అద్వర్యములో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురుస్వామి తో కేక్ కట్ చేయించి శాలువా తో సత్కరించి పూలమాలలు, బొకేలు అందించారు. ఈ కార్యక్రమంలో తగరపువలస శ్రీ మణికంఠ స్వీట్స్ అధినేత ఆదిమూలం నాగరాజు, మాల్యాద్రి స్వామి , కృష్ణమూర్తి స్వామి, శ్రీనివాసరెడ్డి స్వామి మరియు లక్ష్మీపురం శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు గురుస్వాములు గాడు శ్రీను, బోని ఈశ్వరరావు పాల్గొన్నారు.

### దేశ ప్రధాని విశాఖ పర్యటన సందర్భంగా నవంబర్ 11న జిల్లా వ్యాప్తం నిరసనలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 11, 12 తేదీల్లో విశాఖ పర్యటనకు వస్తున్న సందర్భంగా ఆంధ్ర రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 11న అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజులు పిలుపునిచ్చారు.

ఈ రోజు అనకాపల్లి కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి కె.లోకనాథం గారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు చేయకుండా, విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు చేయకుండా ద్రోహం చేసిందని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన విశాఖ స్టీల్‌ప్లాంట్ ను కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎలాగైనా ప్రైవేటీకరణ చేయాలని చూస్తోందన్నారు. రాష్ట్ర రాజధాని నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. రాష్ట్రానికి అన్ని విధాల మోసం చేస్తున్న దేశ ప్రధాని మంత్రి విశాఖ వస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ తమ వ్యతిరేకతను తెలియజేయాలని సిపిఎం కోరుతోంది.

# ఓటుహక్కు వజ్రాయుధం వంటిది




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకట రావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఆర్ సిఎం స్కూల్ ఆవరణలో ఓటుహక్కు నమోదు పై అవగాహనా ర్యాలీని ప్రారంభించారు. ఓటరు నమోదు అవగాహనా ర్యాలీ అర్ సి ఎం స్కూల్ నుండి మూడు రోడ్ల జంక్షన్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు ఓటరుగా నమోదు అవ్వండి - తలరాతను మార్చండి, మార్పు కావలంటే తప్పనిసరిగా ఓటు వేయాలి తదితర నినాదాలతో ప్రజలను చైతన్యపరుస్తూ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి కీలకమని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. 17 సంవత్సరాలు పైబడిన యువత ఓటర్ల జాబితాలో పేర్లను నమోదుకు ముందుగానే దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి కావాలనే నిబంధన కోసం వేచి చూడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. జనవరి 1వ తేదీ మాత్రమే కాకుండా ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబరు 1వ తేదీల నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే యువత ముందస్తు దరఖాస్తులను దాఖలు చేయడానికి వీలు కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇకపై ఓటర్ల జాబితాను ప్రతీ త్రైమాసికంలో తాజా పరచడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అర్హులైన యువత నమోదు చేసుకున్న అనంతరం వారికి ఓటరు ఫొటో గుర్తింపు కార్డు (ఐపిఐసి)ను జారీచేస్తారని ఆయన చెప్పారు. 2023 ఓటర్ల జాబితా వార్షిక సవరణలో భాగంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న ఓటరు నమోదు కార్యక్రమంలో 2023 సంవత్సరం ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబరు 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు వయస్సు పూర్తి చేసుకునే వారు ఓటరుగా నమోదు కావడానికి ముందస్తుగా దరఖాస్తు సమర్పించవచ్చని ఆయన సూచించారు. యువకులు ఫారం -6 నింపి ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందని తెలిపారు. ఎన్నికల ఓటరు ముసాయిదా తయారుకానున్న దృష్ట్యా అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని అన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడంలో అతిపెద్ద పాత్ర ఓటర్ల దని బాధ్యతగల ప్రతి పౌరుడు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. దేశాభివృద్ధికి, పటిష్ట ప్రజాస్వామ్యానికి ఓటుహక్కు ఎంతో కీలకమని అన్నారు. యువత నిరక్షరాస్యులకు అవగాహన కల్పించి ఓటుహక్కు వినియోగించుకొనెలా చైత్యం తీసుకురావాలన్నారు. అనంతరం అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ ఓటరుగా నమోదు చేసేందుకు ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.హేమలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, ఆర్ బీ ఎస్ కే జిల్లా సమన్వయ అధికారి డా. ధవళ భాస్కరరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, మున్సిపల్ కమిషనర్ జాగరపు రామఅప్పల నాయుడు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జి.వరహాలు, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వేంకటేశ్వర రావు, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి పి. సీతారాం, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి ఉమామహేశ్వర రావు, జిల్లా ప్రణాళిక అధికారి వీర్రాజు, జిల్లా భూగర్భ జలాల అధికారి కె.రాజశేఖర రెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు, తహశీల్దార్ శివన్నారాయణ, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యారోగ్య రంగం పనితీరు ప్రశంసనీయం



**విజయనగరం:** జిల్లాలో వైద్యారోగ్య రంగం పనితీరును, కేంద్రబృందం అభినందించింది. ముఖ్యంగా సఖి, ఫ్యామిలీ డాక్టర్ సేవలు, మౌలిక వసతుల కల్పన, ఆశా, ఇతర సిబ్బంది పనితీరు, పర్యవేక్షణ, మందుల సరఫరా తదితర అంశాలను ప్రత్యేకంగా ప్రశంసించారు. వైద్య సేవలపట్ల ప్రజలు కూడా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు, బృందం వెల్లడించింది.

జాతీయ ఆరోగ్య మిషన్, ఎన్‌హెచ్ఆర్‌సికి చెందిన 15వ కామన్ రివ్యూ మిషన్ ఏడుగురు సభ్యుల బృందం జిల్లాలో నాలుగురోజులపాటు పర్యటించింది. ఈ బృందం గ్రామాల్లో పర్యటించి, వైద్యరంగంలో క్షేత్రస్థాయి పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. సిబ్బందికి ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, తమకు నచ్చిన ప్రదేశాలకు వెళ్లి మరీ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సిబ్బందితో, ప్రజలతో మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ పర్యటనలో వీరు పరిశీలించిన అంశాలను, బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారికి వివరించారు. పలు సూచనలు చేశారు.

కేంద్ర బృందం సభ్యులు డాక్టర్ రంజన్ కుమార్ ఛౌదురి, డాక్టర్ అంకుర్ నాయర్, విశాల్ కటారియా, డాక్టర్ విజయ్ రజనా, డాక్టర్ శ్వేతాశర్మ, డాక్టర్ మోనికా షైనీ, డాక్టర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ, తాము అధ్యయనం చేసిన విషయాన్ని అంశాలవారీగా వివరించారు. క్షేత్రస్థాయిలో ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, వైద్యులు ప్రజలకు మంచి సేవలను అందిస్తున్నారని చెప్పారు. పర్యవేక్షణ సిబ్బంది కూడా బాగా పనిచేస్తున్నారని అన్నారు. సఖి గ్రూపులు మెరుగైన ఫలితాలను ఇస్తున్నాయని, వివిధ ఆరోగ్యపరమైన అంశాలపై చక్కని అవగాహన కల్పిస్తున్నాయని చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం చాలా మంచి ప్రయత్నమని అభినందించారు. జిల్లా సర్వజనాసుపత్రి నుంచి సిహెచ్‌సిలు, పిహెచ్‌సిలు కూడా ప్రజలకు మంచి వైద్య సేవలను అందిస్తున్నాయని చెప్పారు. జిల్లాలో అమలు చేస్తున్న సేఫ్ డెలివరీ కేలండర్ విధానాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. టిబి నియంత్రణతోపాటు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ తదితర వ్యాధుల నిర్మూలనా కార్యక్రమాలను చక్కగా అమలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో డిజిటల్ హెల్త్ చక్కగా అమలు జరుగుతోందని, చాలామంది సిబ్బందికి డిజిటల్ పరిజ్ఞానం కూడా మెండుగా ఉందని అభినందించారు. టెలీమెడిసిన్, బ్లడ్‌బ్యాంకు సేవలను ప్రస్తుతించారు. ముఖ్యమైన మందులన్నీ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచారని చెప్పారు. అత్యవసర సేవలను కూడా చక్కగా అందిస్తున్నారని అన్నారు. ఆపరేషన్ థియేటర్లలో అవసరమైన అన్ని రకాల ఆధునిక పరికరాలను అందిబాటులో ఉంచారని చెప్పారు. బయోమెడికల్ పరికరాలు కూడా ఉన్నాయని అన్నారు. స్కానింగ్, ఎంఆర్ఐ, ఎక్సరే పరీక్షలను అవసరమైన వారికి అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలపట్ల ప్రజలు కూడా సంతృప్తిగా ఉన్నారని అభినందించారు.

రిఫరల్ విధానంలో మార్పులు తేవాల్సి ఉందని కేంద్రబృందం సూచించింది. అత్యవసర రోగులను పిహెచ్‌సిల నుంచి జిల్లా కేంద్రాసుపత్రికి లేదా ఇతర పెద్ద ఆసుపత్రులకు నేరుగా తరలించడం వల్ల, విలువైన సమయం ఆదా అవుతుందని చెప్పారు. ఘోషా ఆసుపత్రిలో పనిచేస్తున్న టెలీమెడిసిన్ సేవలను 24 గంటలకు విస్తరించాలని సూచించారు. జిల్లా కేంద్రాసుపత్రి, ఘోషా ఆసుపత్రుల్లో కూడా సాధారణ ప్రసవాలు జరగడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సాధారణ ప్రసవాలు పిహెచ్‌సిల్లోనే పిహెచ్‌సిల్లో జరిగేలా చూడాలని, రిస్క్ ఉన్నవాటిని మాత్రమే తరలించాలని సూచించారు. కుటుంబ నియంత్రణా కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని కోరారు. కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను పెంచాలన్నారు. మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉందని, దీనిని నివారించడానికి కృషి చేయాలని అన్నారు. కొన్ని పిహెచ్‌సిల్లో పాత పరికరాలు ఉన్నాయని, వాటి స్థానంలో కొత్త పరికరాలను అందజేయాలని సూచించారు. అత్యవసర టెలీమెడిసిన్ సేవలను కూడా ప్రారంభించాలని అన్నారు.

కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ, బృందం చేసిన సూచనల్లో పలు అంశాలను తాము ఇప్పటికే గమనించడం జరిగిందని, మార్పులు చేసేందుకు ఇప్పటికే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సూచనల్లో కొన్నిటిని జిల్లా స్థాయిలో అమలు చేస్తామని, రాష్ట్రస్థాయిలో చేయాల్సిన అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. వైద్య రంగంలో కేంద్ర బృందం ఆశించిన మార్పులను ఆరు నెలల్లో తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ఆకాంక్షిత జిల్లాలో, విజయనగరం జిల్లా కూడా ఒకటి అని ఈ సందర్భంగా తెలియజేశారు. కేంద్రం సూచించిన పలు కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్, జాయింట్ డైరెక్టర్ అర్జునరావు, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్‌వి రమణకుమారి, డిసిహెచ్ఎస్ డాక్టర్ జి.నాగభూషణరావు, ఇతర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మాణ సామగ్రి సరఫరా జాప్యం కారాదు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** నాడు నేడు పనులకు నిర్మాణ సామగ్రి సరఫరా జాప్యం కారాదని జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నాడు నేడు పనుల పురోగతిపై జిల్లా అధికారులతో బుధ వారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న నాడు నేడు పనులకు బిల్లులు ఎప్పటికప్పుడు మంజూరు చేయడం జరుగుతోందని, పనుల పురోగతి సాధించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షతన సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, గనుల శాఖ అధికారులు బృందంగా ఏర్పడి ప్రతీ రోజు నాడు నేడు పనులపై చర్చించి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఆయన సూచించారు. పార్వతీపురం మండలంలో పనులు ఎక్కువగా ఉన్నందున దగ్గరలో ఉన్న క్రషర్ నుండి మెటల్ కేటాయింపు చేయాలని అధికారులను ఆదేశించారు. క్రసర్స్ యజమానులకు ఇబ్బంది లేకుండా ధర నిర్ణయించడం జరిగినప్పటికీ పనుల జాప్యం పట్ల ప్రశ్నించారు. క్రషర్ వారీగా జరుగుతున్న సరఫరాల పట్ల నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మెటల్ సప్లై లో జియ్యమ్మ వలస, కురుపాం మండలాలు వెనుకబడి ఉన్నాయని, పురోగతి సాధించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం లక్ష్యాలు కచ్చితంగా పూర్తి చేయవలసిందేనని అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో 55 క్వారీలు, 14 క్రషర్లు ఉండగా 30 క్వారీలు పనిచేస్తున్నా సరఫరాలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.



ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖదికారి డా.ఎస్.డి.వి రమణ, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారి జె. శాంతీశ్వర రావు, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గనుల శాఖ అధికారి చంద్ర నాయక్, క్రషర్స్ క్వారీల యజమానులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తికి ఘన స్వాగతం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూతనంగారాష్ట్ర వైయస్సార్సీపి బీసీ సెల్ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని ప్రభుత్వ విప్ గా ప్రకటించిన తర్వాత మొట్టమొదటిసారిగా విశాఖ విచ్చేసిన జంగా కృష్ణమూర్తి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కమిషన్ నెంబర్ పక్కి దివాకర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణు మాధవ్ ఈరోజు విశాఖపట్నం రాష్ట్ర వైయస్సార్సీపి బీసీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్, కొలా గురువులు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోటాన రాము, శ్రీమతి సత్యాల సాగరిక వెంకట్ రామన్న పాత్రుడు, తుళ్ళి చంద్ర శేఖర్ యదవ్ (యువజన రాష్ట్ర అధికారప్రతినిధి) జి.రవి రెడ్డి యువ రజక కార్పొరేషన్ డైరెక్టర్ జెట్టి హేమంత్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారుఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి పక్కి దివాకర్ గారు కొలా గురువులు గారు మాట్లాడుతూ ఈనెల 11 12 జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ గారి పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేస్తున్నారు ఈ సభను పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యే విధంగా ప్రతి నాయకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు.

# దేశంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితా విడుదల..!



**న్యూఢిల్లీ:** దేశంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాను కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు(సీపీసీబీ) విడుదల చేసింది.బీహార్‌లోని కతిహార్ దేశంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాలో అగ్రస్థానం సంపాదించుకుంది. ఈ జాబితాలో ఏపీలోని విశాఖపట్టణంతోపాటు తెలంగాణ రాజధాని హైదరాబాద్ కూడా ఉన్నాయి. ఈ మేరకు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు(సీపీసీబీ) నిన్న కాలుష్య నగరాల జాబితాను విడుదల చేసింది.జాబితాలో అగ్రస్థానంలో ఉన్న కతిహార్‌లో గాలి నాణ్యత (ఏక్యూఐ) 360 పాయింట్లకు పడిపోగా, ఢిల్లీలో 354, నోయిడాలో 328, ఘజియాబాద్‌లో 304 పాయింట్లతో వరుసగా ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. బీహార్‌లోని బెగుసరాయ్, హర్యానాలోని బల్లాబ్‌గఢ్, ఫరీదాబాద్, కైతాల్, గురుగ్రామ్, మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ కూడా కాలుష్య కారక నగరాల జాబితాలో చేరాయి. తెలుగు రాష్ట్రాల్లో విశాఖపట్టణం, హైదరాదాబాద్ కూడా కాలుష్య నగరాల జాబితాలో చోటు దక్కించుకోవడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖపట్టణంలో గాలిలో నాణ్యత 202 పాయింట్లుగా ఉండగా, హైదరాబాద్‌లో 100 పాయింట్లుగా ఉంది. ఇక, అనంతపురం (145), తిరుపతి (95), ఏలూరు (61) కూడా ఈ జాబితాలో చేరాయి.

# ఉక్కు మనదే హక్కు మనదే




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉక్కు మనదే హక్కు మనదే. స్టీల్‌ప్లాంట్ అమ్మకం అపుతూ ప్రధాని మోడీ ప్రకటన చేయాల్సిందేనని జిల్లా కార్మిక ప్రజా సంఘాలు గర్జించాయి. స్టీల్‌ప్లాంటు అమ్మకం నిలుపుదల, 5800 మంది నిర్వాశితులకు పర్మినెంటు ఉద్యోగాల కల్పన, స్టీల్‌కు స్వంతగనులు కేటాయింపు, సంస్థ 100% ఉత్పత్తి జరిగేలా ఆర్థిక ప్యాకేజీల గురించి ప్రధాని ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలో డిఆర్‌ఎం ఆఫీస్ నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించాయి.

అనంతరం జివిఎంసి వద్ద సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ అధ్యక్షతన సభ జరిగింది.

సభలో విశాఖ జిల్లా కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైఎస్ ఛైర్మన్లు పడాల రమణ, బి.నాగభూషణం, కన్వినర్లు ఎన్.కనకరావు, వై.కొండయ్య, పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి ఎం.లక్ష్మి, ఐద్వా జిల్లా కార్యదర్శి వై.సత్యవతి మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఇతర ప్రభుత్వ రంగ సంస్థల వలె ఏర్పాటు చేసింది కాదు. త్యాగాలు మయం. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో 32మంది ప్రాణ బలిదానం చేసారు. 64 గ్రామాలకు చెందిన 16500 మంది రైతులు 22వేల ఎకరాల భూత్యాగం చేసారు. వందలాది మంది లాఠీ దెబ్బలు తిన్నారు. జైళ్లపాలయ్యారు. సంస్థ ఏర్పాటుకు పెట్టిన 4890 కోట్లు ప్రజలవి. నేడు సంస్థ ఆస్థి విలువ రూ.3లక్షల కోట్లు ప్రజల సంపద. దీనిని అమ్మేహక్కు కేంద్ర బిజెపి పాలకులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ప్రధానికి ఈరాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల ప్రయోజనాల మీద ఏమాత్రం చిత్తశుద్ధి వున్నా స్టీల్ ప్లాంటు అమ్మకాన్ని నిలిపివేస్తూ వెంటనే ప్రకటన చేయాలని ఏజెసి నాయకులు డిమాండ్ చేసారు.

విశాఖ వస్తున్న ప్రధాన మంత్రి గారిచేత స్టీల్‌ప్లాంటు అమ్మకం నిలిపివేత ప్రకటన రాష్ట్ర ముఖ్యమంత్రి చేయించాలి. ఇది తన బాధ్యత. తనతోపాటు కార్మిక, ప్రజా సంఘాల ప్రతినిధులను ప్రధాని వద్దకు తీసుకువెళ్లాలి. విశాఖ, రాష్ట్ర ప్రజల యొక్క డిమాండ్లు ప్రధాని వద్దకు తీసుకు వెళ్లాలి. ఒత్తిడి పెంచి ప్రకటన చేయించాలి. లేనిపక్షంలో మోడీ ప్రభుత్వంతోపాటు ఈప్రభుత్వానికి కూడా స్టీల్‌ప్లాంటు అమ్మకంలో భాగం వుందని ప్రజలు భావించవలసి వస్తుంది. ప్రధాన రాజకీయ పార్టీలు కూడా ఐక్యంగా ప్లాంటు అమ్మకాన్ని ప్రధాని నిలుపుదల చేసేలా గట్టిగా నిలవాలన్నారు.

**అరెస్టులు అమానుషం**

స్టీల్‌ప్లాంటు అమ్మకాన్ని ఆపించాల్సింది. రాష్ట్ర ప్రభుత్వం. ఈపని చేయకుండా స్టీల్‌ప్లాంటు కార్మికులపై నిర్బంధం ప్రయోగించడం దారుణం. దీనిని జెఎసి తీవ్రంగా ఖండిస్తున్నది. స్టీల్ కార్మికుల బైక్‌ర్యాలీని అనుమతించలేదు. పాదయాత్రను అడ్డుకొని వందలాది మందిని అరెస్టు చేసి గాజువాక స్టేషన్‌లో పెట్టారు. ప్రభుత్వ చర్య స్టీల్‌ప్లాంట్ అమ్మలనే బిజెపి ప్రభుత్వానికి ఊడిగం చేసేదిలా వుంది. ఈ నిర్బంధ పద్ధతులు ఆపకపోతే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా గ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నారు.

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యుఎస్ఎన్ రాజు, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కుసుమ, ప్రజా నాట్య మండలి కార్యదర్శి ఎం.చంటి, అరుణోదయ సాంస్కృతిక మండలి కార్యదర్శి నిర్మల, డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు జె.ప్రభాకరరావు, సిఐటియు నాయకులు బి.జగన్, పి. పైడిరాజు, ఎం.సుబ్బారావు, వి.క్రిష్ణ రావు, ఎఐటియుసి నాయకులు ఎస్‌కె. రెహమాన్, ఎం. మన్మధరావు, సిఎఫ్‌టియుఐ నాయకులు వెంకటలక్ష్మి, ఐఎన్‌టియుసి నాయకులు నరసింగరావు, తదితరులు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ అమ్మకం ఆపుతామని ప్రధాని ప్రకటించే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

# ఓటర్ల నమోదు అవగాహన సైకిల్ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక రింగ్ రోడ్ జంక్షన్లో డిఆర్ఓ పి. వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం ఓటర్ల నమోదు అవగాహన సైకిల్ ర్యాలీని వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థి, విద్యార్థినిలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. రింగ్ రోడ్ నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ నాలుగు రోడ్లు నెహ్రూ చౌక్ జంక్షన్ వరకు కొనసాగించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి, మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవడం అనేది మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు.

ఓటు తో మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవడం వలన సమాజం ప్రభావితమవుతుందన్నారు.

ప్రతి శనివారం స్పెషల్ క్యాంపెనింగ్ ద్వారా పోలింగ్ బూత్ లో డ్రాఫ్ట్ ఎలక్ట్రికల్ రోల్స్ ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.అభ్యంతరాలు ఏమైనా ఉంటే డిసెంబర్ 26వ తేదీ లోపల వీఆర్వో ,బిఎల్వోస్ కి తెలియపరచాలని అన్నారు. ఇప్పటికే డ్రాఫ్ట్ ఎలక్ట్రికల్ రోల్స్ ద్వారా జిల్లాలో 12 లక్షల 68,900 మంది తమ ఓటుని నమోదు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఎవరైనా 18 సంవత్సరాల నిండిన విద్యార్థులు, యువకులు తప్పనిసరిగా స్థానికంగా ఉన్న పోలింగ్ బూతు కు వెళ్లి ఓటును నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో , ఆర్డీవో చిన్నికృష్ణ, ఎంఈఓ దివాకర్, ట్రాఫిక్ సిఐ శ్రీను వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణ గ్రంథము)

**పదునెమిదవ రోజు పారాయణము**

**పంచమాధ్యాయము**

నారదుడు చెప్పినదంతా విన్న పృథువు 'ఓ దేవర్షీ! కార్తీక మాసపు గొప్పదనమును వివరించి, నన్ను ధన్యుని చేశావు. అదే విధంగా స్నానాది విధుల్ని, ఉద్యాపన విధినీ కూడా యథావిధిగా తెలియజేయవలసిన 'దని కోరగా, నలువ చూలి ఇలా చెప్పసాగాడు.

**కార్తీకవ్రత విధి విధానములు**

**శౌచ**

శ్లో॥ ఆశ్విన్యస్యతు మాసస్య యా శుద్దైకాదశీ భవేత్
కార్తీకస్య వ్రతారంభం తస్యాం కుర్యా దతంద్రితః ॥

మహారాజా! ఈ కార్తీక వ్రతాన్ని అశ్వీయుజ శుద్ధ ఏకాదశినాడే ప్రారంభించాలి. ముఖమార్జనం చేయని వాళ్లకు మంత్రాలు పట్టివ్వవు. కాబట్టి - ముఖమునూ, జిహ్వనూ ఎప్పుడూ శుభ్రంగా వుంచుకోవాలి.

**మంత్రం: ఆయుర్బలం యశోవర్చః ప్రజాః పశు వసూనిచ**
**బ్రహ్మ ప్రజ్ఞాం చ మేథాం చ త్వన్నో దేహివనస్పతే ॥**

అనే మంత్రం పఠిస్తూ దంతధావనం చేసుకోవాలి. క్షయతిథులలోనూ, ఉపవాస దినాలలోనూ, పాడ్యమి - అమావాస్య - నవమి - పక్ష - సప్తమి - సూర్యచంద్ర గ్రహణాలూ - ఈ వేళల్లో దంతధావనం చేయకూడదు. ముళ్ల చెట్లు, ప్రత్తి, వావి, మోదుగ, మర్రి, ఆముదం - ఈ చెట్ల యొక్క పుల్లలతో దంతధావనం చేసుకోకూడదు.

దంతధావనం తరువాత - భక్తి-నిర్మలబుద్ధి కలవాడై - గంధ పుష్పం తాంబూలాలను గ్రహించి శివాలయానికి గాని, విష్ణ్వాలయానికి గాని వెళ్లి - అక్కడి దైవతాలకు అర్ఘ్యపాద్యాది ఉపచారాలను ఆచరించి, స్తోత్ర నమస్కారాల్ని సమర్పించి, నృత్యగీత వాద్యాది సేవలను చేయాలి. దేవాలయాలలోని గాయకులు, వర్తకులు, తాళమృదంగాది వాద్య విశేష విద్వాంసులు, వీళ్లందర్నీ విష్ణు స్వరూపులుగా భావించి పుష్పతాంబూలాదులతో అర్చించాలి. కృతయుగంలో యజ్ఞం, ద్వాపరంలో దానం భగవత్ప్రీతికరాలు కాగా, ఈ కలియుగంలో భక్తియుతమైన సంకీర్తన మొక్కటే ఆ భగవంతునికి సంతసాన్ని కలిగిస్తుంది. హరిహర దుర్గా గణేశ సూర్యారాధనలకు ఉపయోగించకూడని పూవులు ఓ రాజా! దిరి శెన, ఉమ్మెత్త, గిరిమల్లి, మల్లి, బూరుగ, జిల్లేడు, కొండగోగు - వీటి పుష్పాలుగాని, తెల్లటి అక్షతలుగాని విష్ణువును పూజించుటకు పనికిరావు. అదే విధంగా జపాకుసుమాలు, మొల్ల పుష్పాలు, దిరిశెన పూవులు, బండి గురువింద, మాలతి పుష్పాలు - ఇవి ఈశ్వరుడిని పూజించేందుకు తగవు. ఎవరైతే సిరిసంపదలు కావాలని కోరుకుంటున్నారో - అటువంటివాళ్లు -



తులసీదళాలతో వినాయకుడినీ - గరికతో దుర్గా దేవినీ - అవి సెపువ్వులతో సూర్యునీ పూజించకూడదు. ఏ ఏ దేవలలకు ఏఏ పూవులు శ్రేష్టమైనవఓ వాటితోనే పూజించాలి. అలా పూజించినప్పటికీ కూడా -

**శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం సురేశ్వర**
**యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥**

'ఓ దేవా! మంత్ర క్రియాదిక లోపభూయిష్టమైనప్పటికినీ, నాచే చేయబడిన పూజ నీకు పరిపూర్ణమైనదగును గాక' అని క్షమాపణ కోరుకోవాలి. ఆ పిదప దైవానికి ప్రదక్షిణ నమస్కారాదులను ఆచరించి, పునః క్షమాపణలు చెప్పుకుని, నృత్యగా నాది ఉపచారాలతో పూజను సమాప్తి చేయాలి. ఎవరైతే కార్తీక మాసంలో ప్రతిదినం రాత్రి శివపూజను గాని, విష్ణుపూజను గాని ఆచరిస్తారో వాళ్లు సమస్త పాపాల నుండి విడివడిన వాళ్లయి - వైకుంఠాన్ని పొంది తీరుతారు.

**పంచమోధ్యాయస్సమాప్తః (ఐదవ అధ్యాయము సమాప్తము)**

**షష్ఠాధ్యాయము**

నారదుడు చెబుతున్నాడు. రాజా! మరింత వివరంగా చెబుతాను విను. వ్రతస్థుడు మరో రెండు ఘడియలలో తెల్లవారుతుందనగా నిద్ర లేచి, శుచియై నువ్వులూ, దర్భలూ, అక్షతలు, పువ్వులు, గంధమూ తీసుకుని నది వద్దకు వెళ్లాలి. చెరువులలోగాని దైవనిర్మితజలాశయాలలో గాని, నదులలోగాని, సాగరసంగమాలలో గాని స్నానం చేస్తే - ఒకదాని కంటే ఒకటి పది రెట్ల పుణ్యానిస్తుంది. ఏ పుణ్యతీర్థంలో స్నానం చేసినా - అంతకు పది రెట్లు ఫలం కలుగుతుంది. ముందుగా విష్ణువుని స్మరించి, స్నాన సంకల్పం చేసి, దేవతలకు అర్ఘ్యాలనీయాలి.

**అర్ఘ్యమంత్రం**

**శ్లో ॥ నమః కమలనాభాయ నమస్తే జలశాయినే**
**నమస్తేస్తు హృషీకేశ గృహాణార్ఘ్యం నమోస్తుతే ॥**

ఉపరివిధంగా అర్ఘ్యాదులనిచ్చి, దైవధ్యాన నమస్కారాదులను చేసి - 'ఓ దామోదరా! ఈ జలమందు స్నానము చేయుటకు ప్రయత్నించుచున్నాను. నీ అనుగ్రహం వలన నా పాపములన్నీ నశించిపోవును గాక! హే రాధారమణా! విష్ణూ! కార్తీక వ్రతస్నాతునడగుచున్న నా అర్ఘ్యాన్ని స్వీకరించుదువు గాక!

**స్నానవిధి**

ఇలా వ్రతస్థుడు గంగ, విష్ణు, శివ, సూర్యుల్ని స్మరించి - బొడ్డులోతు వరకకు నీటిలో దిగి, యధావిధిగా స్నానం చేయాలి. గృహస్థులు ఉసిరిక పప్పు, నువ్వుల చూర్ణంతోనూ - యతులు, తులసి యొక్క మొదలి మన్నుతోనూ స్నానం చేయాలి. విదియ, సప్తమి, దశమి, త్రయోదశి, అమావాస్య - ఈ ఆరు తిథులలోనూ - నువ్వులతోనూ, ఉసిరిపండ్లతోనూ స్నానం చేయకూడదు. ముందుగా శరీరశుద్ధికి స్నానం చేసి, ఆ తరువాతనే మంత్ర స్నానం చేయాలి. స్త్రీలు, శూద్రులు పురాణోక్త మంత్రాలతోనే స్నానం చేయాలి. భక్తిగమ్యుడై ఎవడు దేవకార్యార్థం త్రిమూర్త్యాత్మకుడయ్యాడో సర్వపాపహరుడైన ఆ విష్ణువు నన్నీ స్నానముచే పవిత్రుని చేయుగాక! విష్ణ్వాజ్ఞాపరులైన ఇంద్రాది సమస్త దేవతలును నన్ను పవిత్రుని చేయుదురు గాక! రోహిరా యజ్ఞ మంత్రబీజ సంయుతాలైన వేదాలు, వశిష్ఠ కశ్యపాది మునివరిష్ఠుల నన్ను పవిత్రునిగా చేయుదురుగాక, గంగాది సర్వనదులు, తీర్థాలు, జలధారలు, నదాలు, సప్త సాగరాలు, ప్రదాలు నన్ను పవిత్రుని చేయుగాక. ముల్లోకాలలోనూ గల అరుంధత్యాది పతివ్రతామ తల్లులు, యక్ష, సిద్ధ, గరుడాదులు - ఓషధులు, పర్వతాలు నన్ను పవిత్రు చేయుగాక!" ఉపరి మంత్రయుక్తంగా స్నానం చేసి - చేతియందు పవిత్రాన్ని ధరించి దేవ-ఋషి-పితృ తర్పణాలను విధిగా చేయాలి. కార్తీకమాసంలో పితృతర్పణ పూర్వకంగా ఎన్ని నువ్వులయితే విడువబడుతున్నాయో అన్ని సంవత్సరముల పాటు పితృదేవతలు స్వర్గంలో నివసిస్తున్నారు. ఆ తర్పణానంతరం నీటి నుండి తీరానికి చేరి, ప్రాతఃకాలానుష్ఠానం (సంధ్యావందనాది) నెరవేర్చుకొని - విష్ణు పూజను చేయాలి. పిదప - అర్ఘ్యమంత్రం -

**శ్లో॥ ప్రతిపత్ కార్తీకమా సే స్నాతస్య విధినామమ**
**గృహాణార్ఘ్యం మయాదత్తంరాధయా సహితోహ రే ॥**

అనే మంత్రంతో గంధ పుష్పఫలాలతో కూడిన అర్ఘ్యాన్ని, క్షేత్ర తీర్థ దైవతాలను స్మరించి సమర్పించాలి. అనంతరం వేదపారీణులైన బ్రాహ్మణులకు భక్తిపూర్వకంగా గంధ తాంబూలాదులిచ్చి పూజించి నమస్కరించాలి. అలా పూజించేటప్పుడు -

**శ్లో॥ తీర్థాని దక్షిణే పాదే వేదాస్త న్ముఖమాశ్రితాః**
**సర్వాం గేష్వాశ్రితాః దేవాః పూజితోసిమదర్చయా ॥**

'కుడి పాదమందు సర్వతీర్థములు, ముఖమందు చతుర్వేదములు, అవయవము లందు సర్వదేవతలతో అలరా రే ఈ బ్రాహ్మణ పూజ వలన పవిత్రుడనవుతున్నాను' అని అనుకోవాలి. అటు మీదట వ్రతస్థుడు హరి ప్రియమైన తులసికి ప్రదక్షిణ మాచరించి - 'దేవతలచే నిర్మించబడి, మునులచే పూజింపబడిన విష్ణు ప్రేయసివగు ఓ తులసీ! నీకు చేస్తున్న నమస్కారము నా పాపాలను నాశనము చేయుగాక' అనుకొని - నమస్కరించుకోవాలి. తదుపరి స్థిరబుద్ధి కలవాడై హరికథ, పురాణ శ్రవణాదులలో పాల్గొనాలి. ఇప్పుడు నేను చెప్పినది చెప్పినట్లుగా ఏ భక్తులైతే ఆచరిస్తారో వాళ్లు తప్పనిసరిగా దైవసాలోక్యాన్ని పొందుతారు. సమస్త రోగహారకము, పాపమారకము, సద్బుద్ధిదాయకమూ, పుత్రపౌత్ర ధనప్రదమూ, ముక్తికారకమూ, విష్ణుప్రీతికరమూ అయిన కార్తీక వ్రతాన్ని మించింది, కలియుగంలో మరొకటి లేదు.

**అయిదూ, ఆరు అధ్యాయములు**
**పదునెనిమిదవ (బహుళ తదియ) నాటి పారాయణము సమాప్తము**

# ఈ జ్యూస్‌లు తాగితే డెంగ్యూ జ్వరం తగ్గుతుంది



డెంగ్యూని నయం చేయగల యాంటీవైరల్ మందులు లేవు. అందువల్ల, నోటి రీహైడ్రేషన్, జ్వరాన్ని తగ్గించేందుకు యాంటీ పైరేటిక్స్ మొదలైన ట్రీట్‌మెంట్స్ చాలా కీలకమైనవి. తీవ్రమైన లక్షణాలతో ఉన్న రోగులకు ఆస్పత్రిలో ఉత్తమ సంరక్షన అందించబడుతుంది. డెంగ్యూ వ్యాధి గ్రస్తులు తమను తాము హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి. ప్రతిరోజూ ఎక్కువగా 4 లీటర్ల నీరు తాగాలి. డెంగ్యూతో బాధపడేవారికి హెల్ప్ చేసే కొన్ని డ్రింక్స్ ఉన్నాయి.

గిలోయ్ ఓ మూలిక, గిలోయ్ రసం జీవక్రియను మెరుగుపరుస్తుంది. ఇమ్యూనిటీని పెంచుతుంది. ఇది డెంగ్యూతో పోరాడేందుకు మీకు సాయపడుతుంది. మీరు గిలోయ్ రెండు చిన్న కాడలను ఓ గ్లాసు నీటితో ఉడకబెట్టి ఆ నీటిని వడకట్టి గోరువెచ్చగా ఉన్నప్పుడే తాగండి. అయితే గిలోయ్ జ్యూస్ ఎక్కువగా తాగొద్దని గుర్తుపెట్టుకోండి.

?బొప్పాయి ఆకుల జ్యూస్..

బొప్పాయి ఆకు రసం ప్లేట్‌లెట్ కౌంట్‌ని పెంచేందుకు ఓ బెస్ట్ డ్రింక్. ఇది డెంగ్యూని తగ్గిస్తుంది. మీ ఇమ్యూనిటీని బలంగా చేయడానికి కూడా సాయపడతుంది. కొన్ని బొప్పాయి ఆకులును తీసుకుని వాటిని చూర్ణంగా చేసి రసం తీయాలి. బొప్పాయి ఆకుల రసాన్ని రోజుకు రెండుసార్లు కొద్దిగా తీసుకోవాలి.

**జామపండు జ్యూస్..** జామపండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచుతుంది. ప్యాకేజ్డ్ జ్యూసెస్ బదులు వీటిని తాగడం మంచిదని తెలుసుకోండి. జ్యూస్ బదులు జామపండు కూడా తినొచ్చు.

**తులసి రసం..** సాధారణంగా డెంగ్యూని తగ్గించేందుకు తులసి ఆకులని వాడతారు. ఇది ఇన్ఫెక్షన్‌తో పోరాడేందుకు, త్వరగా కోలుకోవడానికి సాయపడుతుందని చెబుతారు. తాజా తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి వడకట్టండి. కావాలనుకుంటే కాస్తా నిమ్మరసం, తేనె వేసుకుని టీలా తాగొచ్చు.

**కాకరకాయ జ్యూస్..** కొన్ని అధ్యయనాల ప్రకారం, కాకర రసం డెంగ్యూ వైరస్‌కి వ్యతిరేకంగా పనిచేస్తుంది. అందుకోసం దీనిని తాగాలి. దీనిని తయారు చేసేందుకు ముందుగా కాకరకాయని ముక్కలుగా కట్ చేసి. ఓ గ్లాసు నీరు వేసి కలపండి. మరిగించండి. కాసేపటికి మంట ఆర్పేయండి. జ్యూస్ చిక్కగా కాస్తా నీటిని కలపండి.

# మీకు జీర్ణ సమస్యలు ఉన్నాయా?



మానవ శరీరంలో జీర్ణక్రియ చాలా ముఖ్యమైనది, ఎందుకంటే జీర్ణక్రియ సరిగ్గా జరగకపోతే, ఒక వ్యక్తి సహజంగా చికాకుకు గురవుతాడు. ఆరోగ్యం క్షీణిస్తుంది. పొట్ట ఆరోగ్యంగా ఉంటే శరీరమంతా ఆరోగ్యంగా ఉంటుందనే సామెత కూడా ఉంది.

కాబట్టి జీర్ణక్రియ మరియు జీవక్రియ ఆరోగ్యంగా ఉండాలంటే సక్రమంగా ఉండాలి. కాబట్టి జీర్ణక్రియ సరిగ్గా జరగాలంటే ఏం చేయాలి? భోజనం చేసిన తర్వాత చల్లటి నీరు తాగడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుందని కొందరు అంటున్నారు. మరికొందరు వేడివేడి లెమన్ టీ తాగడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుందని అంటున్నారు. మరికొందరు జ్యూస్ లేదా స్మూతీస్ తాగడం మంచిదని అంటున్నారు. కాబట్టి ఏది మంచిది? ఈ కథనం ద్వారా మీ గందరగోళానికి సమాధానం ఇస్తాం.

దీని గురించి నిపుణులు ఏమంటారు? ఐస్ వాటర్ లేదా హాట్ లెమన్ టీ జీర్ణక్రియకు సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు, అయితే వారి ప్రకారం, ఐస్ వాటర్ లేదా చల్లని నీరు జీర్ణక్రియకు సహాయపడదు. అవును, చల్లని లేదా మంచు నీరు జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. అంటే చల్లటి నీరు రక్తనాళాలను కుదించి జీర్ణక్రియను దెబ్బతీస్తుంది. అలాగే, జీర్ణక్రియ సమయంలో పోషకాలను గ్రహించే సహజ ప్రక్రియకు ఆటంకం ఏర్పడుతుందని ఆయన చెప్పారు. కాబట్టి జీర్ణక్రియ కోసం ఐస్ వాటర్ లేదా చల్లటి నీరు తాగడం మంచిది కాదు. బదులుగా, వేడి నిమ్మ టీ లేదా వేడి నిమ్మ టీ జీర్ణక్రియకు ఉత్తమ నివారణగా చెప్పబడింది. నిమ్మకాయ, అల్లం మరియు నీరు కూడా మంచి ఎంపికలు. నిమ్మ మరియు అల్లం రెండింటిలోనూ అజీర్ణం వల్ల వచ్చే చిన్నపాటి కడుపు నొప్పుల నుంచి ఉపశమనం కలిగించే రసాయనాలు ఉంటాయి కాబట్టి, ఈ ఆహారం జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది.

జీర్ణక్రియకు ఏ నూనె మంచిది? కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ మరియు రిఫైన్డ్ ఆయిల్ మధ్య జీర్ణక్రియకు ఏది మంచిదో నిపుణులు అనేక ఆలోచనలు ఇచ్చారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం జీర్ణక్రియకు కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ ఉత్తమం. ఎందుకంటే వాటిలో అవసరమైన కొవ్వు అమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ, విటమిన్ కె, విటమిన్ సి మరియు ఇతర ప్రయోజనకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి మరియు అవి వాటి భాగాల శక్తిని కలిగి ఉంటాయి. ఇది సహజ రూపంలో కూడా లభిస్తుంది. కాబట్టి ఈ రకమైన నూనె జీర్ణక్రియకు మంచిదని భావిస్తారు. అయితే రిఫైన్డ్ ఆయిల్ అజీర్తికి కారణమవుతుందని అభిప్రాయం.

స్మూతీలు జీర్ణక్రియకు మేలు చేస్తాయి పోషకాహార నిపుణులు జీర్ణక్రియ, జ్యూస్ లేదా స్మూతీకి ఏది ఆరోగ్యకరమైనదో వారి అభిప్రాయాన్ని కూడా అందించారు. స్మూతీస్‌లో కొన్ని అదనపు పోషకాలు ఉంటాయి, ఎందుకంటే విటమిన్-రిచ్ పీచు పల్ప్ తొలగించబడదు. స్మూతీలు ముఖ్యమైన పోషకాలు, ఖనిజాలు మరియు ఫైటోకెమికల్స్‌కు అల్పాహారంగా లేదా భోజన సప్లిమెంట్‌గా అద్భుతమైన మూలం, ముఖ్యంగా జీర్ణక్రియను మెరుగుపరచడానికి వివిధ రకాల పండ్లు మరియు కూరగాయలను ఉపయోగిస్తే. అమ్ల ఆహారాలకు దూరంగా ఉండండి. అంటే టొమాటో సాస్, నారింజ, నిమ్మకాయలు, నిమ్మకాయలు మొదలైన సిట్రస్ పండ్లు సహజంగా ఆమ్లంగా ఉంటాయి. ఇది పొట్టలో అసిడిటీని కలిగిస్తుంది మరియు కడుపులో పరిస్థితిని భంగపరుస్తుంది. కోలా మరియు కార్బోహైడ్రేట్ పానీయాలు గ్యాస్ మరియు ఉబ్బరం కలిగిస్తాయి. అమ్ల ఆహారాలు ఎక్కువగా తినడం వల్ల కడుపు నొప్పి మరియు విరేచనాలు సంభవించవచ్చు. ఇది శరీరాన్ని మరింత చికాకుపెడుతుంది.

కార్బోహైడ్రేట్లు తినడం మానుకోండి ఎక్కువ కాలం కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహారాన్ని తినడం వల్ల కడుపులో మంట వస్తుంది మరియు బంగాళాదుంప అధిక కార్బోహైడ్రేట్ ఆహారం. కానీ ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. పాస్తా, డోనట్స్, జంతికలు, బేగెల్స్ అనేవి కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారాలు మరియు ఎక్కువసేపు తీసుకుంటే ప్రేగులకు హాని కలిగిస్తాయి. జీర్ణక్రియ కూడా సమస్య యొక్క సుడిగుండంలో కూరుకుపోతుంది.

ప్రాసెస్ చేసిన ఆహారాన్ని నివారించండి మన ఆరోగ్యాన్ని దెబ్బతీయడంలో ప్రాసెస్డ్ ఫుడ్ మొదటి స్థానంలో ఉంది. దీనికి పోషక విలువలు లేవు, ఫైబర్ లేదు మరియు కృత్రిమ ప్రాసెసింగ్ మరియు రంగులు కడుపు నొప్పికి కారణమవుతాయి. కొన్ని ఆహారాలలో లాక్టోస్ కూడా ఉంటుంది మరియు ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది.

# కళ్లు పొడిబారడానికి కారణాలు.. దాని చికిత్స



ఈ రోజుల్లో చాలా మంది కంప్యూటర్ ముందు పని చేస్తున్నారు. అలాగే, చాలా మంది కంప్యూటర్ ముందు అంతులేని గంటలు పని చేస్తారు. కళ్లకు విశ్రాంతి ఇవ్వకుండా పని చేయడం వల్ల నేడు చాలా మంది కంటి సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు.

కళ్ల మంటలు, కళ్లలో నీళ్ల కారడం, కంటి నొప్పి, కళ్ల వాపు వంటి సమస్యలు ఉంటే వెంటనే చికిత్స తీసుకోవాలి. కంటి సమస్యలు వచ్చినప్పుడు, గుర్తించకుండా వదిలేస్తే, వాటి పరిణామాలు భయంకరంగా ఉంటాయి.

పొడి కళ్ళు కారణాలు: - తగినంత నిద్ర లేకపోవడం - అపరిశుభ్రమైన చేతులతో కళ్లను తాకడం, తద్వారా కంటి ఇన్ఫెక్షన్లు వస్తాయి - రెప్పపాటు లేకుండా ఎక్కువ సేపు కంప్యూటర్ స్క్రీన్ వైపు చూస్తూ ఉండటం - రాత్రిపూట నిద్రలేచి టీవీ చూస్తూ ఉండడం - తక్కువ నీరు త్రాగడం మరియు ఎక్కువసేపు సూర్యకాంతిలో ఉండటం - పొగ, ధూళి ఎక్కువగా ఉండే మురికి ప్రదేశంలో ఉండటం - పౌష్టికాహార లోపం - చాలా ఒత్తిడికి లోనవుతారు - విపరీతమైన ఏడుపు - దీర్ఘకాలిక అనారోగ్యం - ఇంగ్లీషు మందులు ఎక్కువగా తీసుకోవడం - హార్మోన్ల లోపాలు పై కారకాల వల్ల కళ్లు పొడిబారతాయి.

ఎవరికి తరచుగా కంటి పొడి వస్తుంది? పురుషుల కంటే మహిళలు పొడి కళ్ళు ఎక్కువగా ఉంటారు. ఇది హార్మోన్ల లోపాలు మరియు హార్మోన్ల అసమతుల్యత కారణంగా వస్తుంది. బహిష్టు సమయంలో మహిళల్లో కళ్లు పొడిబారడం సర్వసాధారణం.

పొడి కళ్లను ఎలా నివారించాలి? - మనం వ్యక్తులుగా గాలిలోని కాలుష్య కారకాలను తొలగించలేము. అయితే ఆ కాలుష్య కారకాలను తొలగించేందుకు ప్రయత్నాలు చేయవచ్చు. అంటే మనకు చేతనైనన్ని చెట్లు, మొక్కలు నాటవచ్చు. అలాగే ధూమపానం మానుకోండి. - ఇండోర్ మొక్కలను మన ఇళ్లు మరియు కార్యాలయాల్లో పెంచుకోవచ్చు. ఉదాహరణకు, మీరు స్నేక్ ప్లాంట్, స్పైడర్ ప్లాంట్ మరియు కాక్టస్ వంటి మొక్కలను పెంచవచ్చు. ఇవి మన ఇళ్లు లేదా కార్యాలయాల్లోని కాలుష్య కారకాలను సులభంగా గ్రహించగలవు. - రోజూ కనీసం 7 గంటల నిద్ర ఉండేలా చూసుకోండి. రోజూ 8 గంటలు నిద్రపోవడం మంచిది. అది సాధ్యం కాకపోతే, మీరు ప్రతిరోజూ కనీసం 7 గంటలు నిద్రపోవాలి. - కంప్యూటర్ ముందు పనిచేసేటప్పుడు తరచుగా కళ్లు రెప్పవేయాలి.

ఇంకా... - వేసవిలో విపరీతమైన చలిలో లేదా శీతాకాలంలో విపరీతమైన ఉష్ణోగ్రతలో ఎయిర్ కండీషనర్ ఉపయోగించవద్దు. అలా అయితే, అవి మన కళ్లలో పొడిబారడానికి కారణమవుతాయి. - మీరు సూర్యకాంతిలో బయటకు వెళ్లవలసి వస్తే, మీరు సన్ గ్లాసెస్ ధరించవచ్చు. మీరు టోపీలు కూడా ధరించవచ్చు. - వేసవిలో రోజూ చల్లని పాలు, లస్సీ, పెరుగు, మజ్జిగ తాగాలి. ఇవి చర్మానికి కొవ్వు లేదా జిడ్డును అందిస్తాయి మరియు కళ్లను పొడిబారకుండా కాపాడతాయి. పైన పేర్కొన్న అన్ని ప్రయత్నాల తర్వాత, పొడి కళ్ళు సంభవించినట్లయితే లేదా పొడిగా ఉండటానికి కారణం కొనసాగితే, చికిత్స కోసం వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఎందుకంటే కాలక్రమేణా అవి ఆటోమేటిక్‌గా మాయమైపోతాయని మనం అనుకుంటే, అవి మనల్ని మరింత ఇబ్బందులకు గురిచేస్తాయి.

# బద్ధకం దెబ్బకు పోవాలంటే ఈ సింపుల్ టిప్స్ ఫాలో అయిపోండి



పడుకునే ముందు ఉదయం త్వరగా లేవాలని అలారం పెట్టి మరీ పడుకుంటారు. కాని చాలా మంది అలారం మోగుతూ ఉన్నా సరే కాసేపు ఆగి లేద్దాం అని బద్ధకిస్తూ ఉంటారు. ఇలా గంటలు గడిచినా నిద్ర పోతూనే ఉంటాం. దీంతో కాలేజీకో, ఆఫీసుకో టైమ్ అయిపోతూ ఉంటుంది. ఇక ఇంట్లో వారు సుప్రభాతం మొదలుపెడితే నెమ్మదిగా లేచి.. హడావుడిగా రెడీ అవడం మొదలుపెడతాం. ఒకరోజులో కనీసం 7 నుంచి 8 గంటలకు తక్కువ కాకుండా నిద్ర పోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే మొబైల్ ఫోన్లు లేదా కంప్యూటర్ స్క్రీన్ లకు అతుక్కుని కావల్సినంత సమయం పడుకోవడం లేదు. కొంతమంది అయితే నిర్ణీత సమయానికి కంటే ఎక్కువగా నిద్రపోతున్నారు. నిర్ణీత సమయానికంటే తక్కువ పడుకున్నా, ఎక్కువగా పడుకున్నా ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికి కొన్ని గ్రామాల్లో అయితే ఎనిమిది గంటల లోపే భోజనాలు కానిచ్చి.. 9 గంటలకు నిద్రపోతారు. ఉదయమే 5 గంటలకు లేచి.. వారి వారి పనుల్లో మునిగిపోతుంటారు. ముఖ్యంగా వ్యవసాయం చేసే వారి కుటుంబాల్లో అయితే ఈపద్ధతిని తప్పకుండా పాటిస్తారు. ఉదయం కాగానే పొలం వెళ్లాల్సి ఉంటుంది కావున.. రాత్రి 9గంటల లోపే నిద్రపోతారు. ఇలాంటి వారు ఎంతో ఆరోగ్యంగానూ ఉంటారు.

ప్రస్తుతం మారుతున్న లైఫ్ స్టైల్ లో రాత్రి 12 అయినా ఫోను స్క్రీన్ లకు అతుక్కుపోతున్నారు ముఖ్యంగా యువత. దీంతో ఉదయం లేవడానికి బద్ధకిస్తున్నారు. దీంతో చిన్న వయసులోనే అనేక ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు. ఓ వ్యక్తి జీవితంలో నిద్ర అనేది చాలా ముఖ్యమైన విషయం. ఒక రెండు రోజులు సరిగ్గా నిద్రపోకపోతే వెంటనే ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఉంటుంటారు. ప్రతి వ్యక్తి ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోతే దానిని తక్కువ నిద్ర అని, ఎనిమిది గంటల కంటే ఎక్కవ నిద్ర పోతే దానిని ఎక్కువ నిద్ర అని అంటారు. ఈరెండింటిలో ఏది కూడా ఆరోగ్యానికి మంచిది కాదు. అందుకే నిర్ణీత సమయం నిద్రపోవాలి. ఉదయం త్వరగా లేవకపోవడానికి, మన బద్ధకానికి కారణం నిర్ణీత సమయం నిద్రపోకపోవడమే. మన నుంచి బద్ధకాన్ని దూరం చేసి అనుకున్న టైమ్ కి లేవాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం.

**నిర్ణీత సమయం నిద్రపోవడం:** మన వయస్సు, ఆరోగ్య సామర్థ్యాన్ని బట్టి కనీసం ఏడు గంటలకు తక్కువ కాకుండా నిద్ర పోవాలి. అలా చేస్తే శరీరానికి కావల్సినంత విశ్రాంతి దొరుకుతుంది. ఉదయం మనం లేవాల్సిన సమయం ముందే అనుకుంటే దానికి అనుగుణంగా మన నిద్రను ప్లాన్ చేసుకోవాలి. అయితే రాత్రి 11 గంటల లోపే నిద్ర పోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కొంత మంది ఎక్కువ సేపు మొబైల్ స్క్రీన్ లకు అతుక్కుని నిద్రను నిర్లక్ష్యం చేస్తారు. ప్రతి రోజూ పడుకునే ముందు మొబైల్ తో కొంత సమయం గడపడం కొంతమందికి అలవాటుగానూ మారిపోతుంది. అయితే పడుకునే ముందు మొబైల్స్ ను దూరం పెట్టి త్వరగా పడుకోవడం కొద్ది రోజుల పాటు ప్రాక్టీస్ చేస్తే.. ఆవిధానానికి మన శరీరం అలవాటుపడుతుంది. దీంతో ఆరోగ్యంగా ఉండటంతో పాటు.. అనుకున్న సమయానికి లేవచ్చు.

**వ్యాయామం:** సాధారణంగా ఉదయం త్వరగా లేచినా ఏం చేయాలిలే.. ఇంకా ఆఫీసుకు, కాలేజీకి వెళ్లడానికి టైం ఉంది కదా అనే ఉద్దేశంతో బద్ధకంగా ఉండి.. లేవడాన్ని వాయిదా వేస్తూ వస్తారు. అందుకే ప్రతి రోజూ ఉదయం వాకింగ్, వ్యాయమం చేయడాన్ని అలవాటు చేసుకుంటే. తప్పనిసరిగా ఉదయం త్వరగా లేవడానికి అలవాటుపడతారు. వ్యాయామం చేయడం ఆరోగ్యకరం కూడా. వాకింగ్, వ్యాయమం చేయడం ద్వారా అవ్యక్తి ఆరోజంతా ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగానూ ఉంటారు. ముఖ్యంగా శరీర భాగాలు చురుగ్గా పనిచేస్తాయి. బద్ధకం మనిషి నుంచి దూరమవుతుంది.

# ఈ సంకేతాలు మీలో కనిపిస్తే.. జాగ్రత్త పడండి.. కాలేయ వ్యాధికి కారణం కావచ్చు



చాలా మంది పైకి ఆరోగ్యంగానే కనబడతారు. కాని శరీరంలో ఏదైనా భాగం డామేజ్ అయితే మనకు వెంటనే తెలియకపోవచ్చు. దానికి సంబంధించిన లక్షణాలు కన్పించినా మనం వెంటనే మేల్కొకపోవడంతో ఆ సమస్య మరింత తీవ్రతరమవుతుంది. ముఖ్యంగా వ్యక్తి శరీరంలో లివర్ అనేది చాలా కీలకమైన భాగం. కొంతమంది వ్యక్తులకు వారి అలవాట్లే ఆరోగ్యం పాడవడానికి కారణం అవుతుంది. సాధారణంగా కాలేయ సమస్యలు త్వరగా బయటపడవు. కానీ శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తే మాత్రం మన శరీరంలో లివర్ దెబ్బతింటున్నట్లే వెంటనే మేల్కోని తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే.. పూర్తిగా లివర్ పాడయ్యే అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కాలేయం అనేది మానవ శరీరంలో రెండవ అతిపెద్ద అవయవం. ఇది అత్యంత సంక్లిష్టమైన అవయవాలలో ఒకటి. మనం తీసుకునే ఆహారం నుంచి పోషకాలను అందించడం, రక్తం నుంచి విష పదార్థాలను తొలగించడం, రక్తంలో చక్కెర, హార్మోన్ స్థాయిలను నియంత్రించడం వంటి అనేక విధులను కాలేయం నిర్వహిస్తుంది. లివర్ కు సంబంధించిన సమస్యలు త్వరగా బయటపడవు.

**వికారం లేదా వాంతులు:** మానవ కాలేయం విష పదార్థాలను తొలగించగలదు. కానీ తరచుగా వికారం, వాంతులు అవుతుంటే.. అవి కాలేయ వ్యాధి హెచ్చరిక సంకేతాలుగా గుర్తించాలి.

**ముదురు రంగులో మూత్రం:** మూత్రం రంగు మీ ఆరోగ్యం ఎలా ఉందో చెప్పేస్తుంది. ముదురు రంగు మూత్రం నిర్జలీకరణాన్ని సూచిస్తుంది. శరీరంలో హానికరమైన పదార్థాల ఉనికిని కూడా సూచిస్తుంది.

**కామెర్లు:** కాలేయ వ్యాధికి ప్రాథమిక సంకేతాలలో ఒకటి కామెర్లు. కామెర్లు అంటే కళ్లు, మూత్రం పసుపు రంగులోకి మారడం. కాలేయ కణాల నాశనం ఫలితంగా ఇది సంభవిస్తుంది.

**స్కిన్ అలర్జీ:** అధిక స్థాయిలో చర్మంపై దురద వస్తే అది కాలేయ వ్యాధికి ప్రారంభ సంకేతంగా చెప్పుకోవచ్చు. అయితే అన్ని సందర్భాల్లోనూ ఇలా జరగకపోవచ్చు వెంటనే స్కిన్ అలర్జీ ఉంటే వైద్యులను సంప్రదించి వారి సలహాలు, సూచనలు పాటించాలి.

**అలసట:** ఏ పనిచేయకుండానే అలసటగా అనిపిస్తే ఆ లక్షణం కాలేయ వ్యాధికి అత్యంత సాధారణ, ప్రారంభ సంకేతాలలో ఒకటి. కొన్నిసార్లు ఇతర కారణాల వల్ల కూడా అలసటగా ఉంటుంది. కానీ ఈ పరిస్థితి ఎక్కువ కాలం ఉంటే వైద్యుడిని సంప్రదించాలి.

**వాంతులు చేసేటప్పుడు రక్తం** : దీర్ఘకాలిక కాలేయ వ్యాధి లక్షణాలు ఎదుర్కొంటున్నప్పుడు వాంతుల్లో రక్తం కనిపిస్తుంది. ఈ లక్షణాన్ని మీరు గుర్తిస్తే.. వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. సొతం వైద్యం చేసుకోకూడదు.

# ఈ ఒక్క పదార్థాన్ని పాదాలు, అరికాళ్లపై రాస్తే చాలు.. నిద్రలేమితో పాటు ఈ సమస్యలన్నీ మాయం!



అనేక సమస్యలను అధిగమించేందుకు పురాతన కాలంలో నెయ్యిని ఉపయోగించేవారు. మరోవైపు, అరికాళ్లపై నెయ్యి రాస్తే, దాని వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉంటాయి. పాదాల అరికాళ్లపై నెయ్యి రాయడం వల్ల శారీరకంగానూ, మానసికంగానూ ప్రయోజనకరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కేవలం నిద్ర మాత్రమే కాదు. మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు శరీరానికి లభిస్తాయి. ప్రజలు ఈ ప్రయోజనాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం.

అరికాళ్లపై నెయ్యి రాయడం వల్ల కలిగే ప్రయోజనాలు.. అరికాళ్లకు నెయ్యితో మసాజ్ చేయడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రిలాక్స్‌గా ఫీల్ కావడం వల్ల హాయిగా నిద్రపడుతుంది. అరికాళ్లకు నెయ్యి రాసుకుంటే ఆయాసం తొలగిపోతుంది. మంచి నిద్ర రావడమే కాకుండా మానసిక ప్రశాంతత కూడా లభిస్తుంది. ఉదయం నిద్రలేచేప్పుడు ఎంతో ఫ్రెష్‌గా కూడా అనిపిస్తుంది. దీన్ని మీరు అలవాటుగా చేసుకుంటే.. గురక, మధ్య రాత్రిళ్ల మెళకువ, అజీర్ణం, పిత్తులు, తేన్పులు, పేగు సంబంధిత సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

పాదాలు శరీరంలో ముఖ్యమైన భాగాలు. శరీరానికి సంబంధించిన అన్నినరాలు అక్కడే నిలిచి ఉంటాయి. కాబట్టి.. అరికాళ్లను మసాజ్ చేయడం ద్వారా నరాలు బలోపేతమవుతాయి. ఎసిడిటీ తగ్గుముఖం పడుతుంది. మంచి నిద్ర పడుతుంది. అరికాళ్లపై నెయ్యి రాసుకుంటే జలుబు నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు. ఇందుకోసం అరికాళ్ళపై గోరువెచ్చని నూనెను పూయాలి. ఇలా చేయడం వల్ల జలుబు, ఫ్లూ నుండి ఉపశమనం పొందవచ్చు.

రక్త ప్రసరణను పెంచడానికి మీరు వారానికి కనీసం రెండుసార్లు అరికాళ్లపై కూడా నెయ్యి రాసుకోవాలి. ఇది పాదాల నొప్పి నుండి కూడా ఉపశమనం కలిగిస్తుంది. వెన్నునొప్పి కూడా నయమవుతుంది. ఎముకలు దృఢంగా ఉండాలంటే అరికాళ్లకు నెయ్యితో మసాజ్ చేయాలి. ఇలా చేయడం వల్ల మంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా చేయడం వల్ల కొవ్వు తగ్గడమే కాకుండా చర్మం రంగులో కూడా మార్పు వస్తుంది. ఒక వేళ నెయ్యి అందుబాటులో లేకపోతే కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు.

# హాస్టళ్లలో పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పన

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా.. భోజనం, వసతి, చదువు పరంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు జిల్లాలోని హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. బుధవారం కాకినాడ, జగన్నాయకపురంలో సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం నూతన భవనానికి కలెక్టర్ కృతికా శుక్లా.. కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, స్థానిక ప్రజాప్రతినిధులు, రిలయన్స్ ప్రతినిధులు తదితరులతో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ రూ. 40 లక్షల రిలయన్స్ నిధులతో 44 పడకలతో బాలికల వసతి గృహాన్ని నిర్మించి, ఆరు నెలల్లో విద్యార్థులకు అందుబాటులో తేనున్నట్లు తెలిపారు. ఇటీవల నగరంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించామని.. ఎంతో పేరున్న ఈ వసతి గృహ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అందుబాటులో ఉన్న స్థలం, అవసరాల మేరకు కొత్త నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. డైనింగ్ హాల్, మరుగుదొడ్లు వంటి వాటితో పాటు అవసరమైన అన్ని మరమ్మతులు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలోని మరో 12 ఎస్సీ వసతిగృహాల్లో నాడు-నేడు కింద మరమ్మతులు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో పాఠశాలలు, హాస్టళ్లలో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్, శాసనసభ్యులు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జె.రంగలక్ష్మీదేవి, కాకినాడ నగరపాలక సంస్థ



మాజీ డిప్యూటీ మేయర్ సీహెచ్ వెంకట సత్య ప్రసాద్, రిలయన్స్ ప్రతినిధులు టి.విశ్వనాథ్, పి.సుబ్రహ్మణ్యం, ఎస్‌వీఎన్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

# శ్రీ గౌరీ పంచాయతన ఆలయంలో నేటి నుండి 21 వరకు కోటి తులసి పత్రి, కుంకుమ పూజలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానంలో ఈనెల 10 నుండి 21వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్న కోటి తులసి పత్రి, కోటి కుంకుమార్చన కార్యక్రమంకు ఏర్పాట్లన్ని పూర్తి అయ్యాయని ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డేడ సన్యాసి నాయుడు, బుద్ధ రమణాజీ తెలిపారు. బుధవారం స్థానిక కొణతాల సుబ్రహ్మణ్యం కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ జరగని రీతిలో 40 లక్షల రూపాయల వ్యయంతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 40 మంది రుత్వికులు ఈ కార్యక్రమంలో పాల్గొని కోటి తులసి పత్రి కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. ప్రతిరోజు 108 దంపతులు ఈ అర్చనల కార్యక్రమంలో పాల్గొంటారని వారు తెలిపారు. పదవ తేదీ ఉదయం విఘ్నేశ్వరుని పూజతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ ఆలయం నుండి ఊరేగింపుగా వెళ్లిఅనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి కి పసుపు కుంకుమలు సమర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం అక్కడ నుండి సుంకరమట్ట సత్యనారాయణ స్వామి ఆలయానికి వెళ్లి స్వామివారికి పూజలు సమర్పించి అక్కడ నుండి మట్టి తీసుకువచ్చి గౌరీ పంచాయతన ఆలయంలో అంకురార్పణ చేయడం జరుగుతుందని తెలిపారు. 11వ తేదీ నుండి శ్రీ లక్ష్మీ నారాయణ అభిషేకం అలంకరణ విఘ్నేశ్వర పూజ రక్ష దారణ, పంచగవ్య ప్రాసన గోపూజ నిర్వహించబడతాయని తెలిపారు ఉదయం 9:15 నిమిషాల నుండి కోటి తులసి పత్రి పూజను వేద పండితులు 108 దంపతులచే నిర్వహిస్తారని మధ్యాహ్నం ఒంటిగంటకు మహా నివేదన కర్తలకు ఫలహారం విరామ కార్యక్రమం ఉంటుందన్నారు తిరిగి మధ్యాహ్నం 3:15 నిమిషాలకు దంపతులచే కోటి కుంకుమార్చన పూజ సాయంత్రం 6:15 నిమిషాల వరకు నిర్వహిస్తారన్నారు. అనంతరం వేద పండితులచే ప్రవచన కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. 21వ తేదీ వరకు ప్రతిరోజు ఇదే విధంగా ఈ కార్యక్రమాలు ప్రముఖ అర్చక ఎగ్జామినర్ బంకుపల్లి సత్యనారాయణ బ్రహ్మశ్రీ వెంపరాల చంద్రశేఖర్ శర్మ నేతృత్వంల నిర్వహింపబడతాయన్నారు.

వీరితోపాటు ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు గోపాలకృష్ణశర్మ పొందూరు సూర్యనారాయణ శాస్త్రి చాడా శేషు మేడవరపు తేజ కార్యక్రమంలో తమ సహకారాన్ని అందజేస్తారని తెలిపారు. సమావేశంలో ఆలయ కమిటీ కోశాధికారి కర్రి శివ సూర్య నారాయణ, ఉపాధ్యక్షులు ఆళ్ల రామలక్ష్మీ నర్సింగరావు పెంటకోట బాలకృష్ణ సహాయ కార్యదర్శి పెంటకోట ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

**ఈ-టెండరు నోటీస్ నెం. బి/సి. 79/ సిఎటిజి./04/2022, తేది: 07.11.2022**

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ వారు www.ireps.gov.in ద్వారా ఈ-టెండరింగ్ విధానంలో విజయవాడ డివిజన్ యందు దిగువ తెలిపిన 3(మూడు) కేటగిరీలలో వివిధ ఎ-1, ఎ & బి కేటగిరి స్టేషన్ల యందు ఇన్‌స్టలేషన్ మరియు యూనిట్ల ఆపరేషన్ నిమిత్తం ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

1. యూనిట్ల తరహా.: 1.1 మిల్క్ బార్‌లు: నిడదవోలు, సామర్లకోట, అనకాపల్లి & తుని 1.2 జనరల్ మైనర్ యూనిట్లు (జిఎంయుఎస్): నెల్లూరు, చీరాల, విజయవాడ, ఏలూరు, సామర్లకోట & అన్నవరం 1.3 మల్టీపర్పస్ స్టాల్స్ (ఎంపిఎస్): విజయవాడ, తుని & మచిలీపట్నం

ముఖ్యమైన గమనికలు :

1. ఈ టెండరు యొక్క సంపూర్ణ వివరములు భారతీయ రైల్వే యొక్క ఈ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in యందు లభించేయబడినవి.
2. టెండర్లు 02/12/2022 తేది : గం. 15:00ల వరకు స్వీకరించబడును. (రెండువేల ఇరవై రెండవ సంవత్సరం డిసెంబరు నెల రెండవ రోజు). స్వీకరింపబడిన టెండర్లు అదేరోజు అనగా 02/12/2022 గం. 15:00 తరువాత తెరువబడును.

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

**ఈ-టెండరు నోటీస్ నెం. 04/2021-22/పియుబి.5/ఇతర ఎన్ఎఫ్ఆర్ తేది: 07-11-2022**

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ విజయవాడ డివిజన్ వారు సింగిల్ ప్యాకెట్ సిస్టం విధానంలో వ్యక్తులు (అనగా 18 సంవత్సరముల పైబడిన భారత జాతీయులు), భాగస్వామ్య సంస్థలు మరియు కంపెనీలు/ఫరమ్‌లు (రిజిస్టర్ కాబడిన/ భారతదేశంలో ఇన్ కార్పొరేట్ కాబడిన)ల నుండి దిగువ తెలిపిన పబ్లిసిటీ కాంట్రాక్టులను స్టేషన్లు/ స్టేషన్ల వెలుపల విజయవాడ డివిజన్ ప్రాంతంలో కేటాయించుట కొరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

1. ప్యాకేజీ-1 యొక్క కాంట్రాక్టు : అనకాపల్లి మరియు విజయవాడ స్టేషన్ల నడుమ బ్రాంచి లైన్లతో సహా రైళ్లలో మిస్లీనియస్ ఐటమ్‌లు విక్రయించు కాంట్రాక్టు.
పని పేరు : విజయవాడ రైల్వేస్టేషన్ యందు బ్రాంచి లైన్లతో సహా అనకాపల్లి మరియు విజయవాడ స్టేషన్ల నడుమ రైళ్లలో మిస్లీనియస్ ఐటమ్‌లు విక్రయించుటకు మూడు సంవత్సరములకు (3) కాంట్రాక్టు. మొదటి సంవత్సరమునకు రిజర్వ్ ధర రూ 16,66,666/- ధరావత్తు: రూ. 1,10,400
2. ప్యాకేజీ-2 యొక్క కాంట్రాక్టు : గూడూరు మరియు విజయవాడ స్టేషన్ల నడుమ రైళ్లలో మిస్లీనియస్ ఐటమ్‌లు విక్రయించు కాంట్రాక్టు.
పని పేరు : గూడూరు- విజయవాడ స్టేషన్ల నడుమ విజయవాడ రైల్వేస్టేషన్‌తో సహా మూడు సంవత్సరముల కాలమునకు మిస్లీనియస్ ఐటమ్స్ విక్రయించు కాంట్రాక్టు. మొదటి సంవత్సరమునకు రిజర్వ్ ధర రూ 12,50,000/- ధరావత్తు: రూ. 82,800
3. విజయవాడ రైల్వే స్టేషన్ యందు రెండు రోబోటిక్ మాసేజ్ కుర్చీలు ఒక ఫుట్ మాసేజర్‌తో సహా ప్లాట్‌ఫారం నెంబరు 1పై ఏర్పాటు చేసుకొనుట.
కాంట్రాక్టు తరహా ప్రదేశము. : విజయవాడ రైల్వేస్టేషన్ యందు ప్లాట్‌ఫారమ్ నెంబరు 1పై ఎస్కలేటర్ సమీపంలో రోబోటిక్ మాసేజి చేయు రెండు కుర్చీలు ఒక ఫుట్ మసేజర్‌తో సహా ఏర్పాటు చేసి 3(మూడు) సంవత్సరముల పాటు నిర్వహించుకొను కాంట్రాక్టు. ఆపరేషన్ & నిర్వహణ విధానంలో. 1వ సంవత్సరమునకు రిజర్వ్ ధర రూ. 5,20,000/- ధరావత్తు: రూ. 34,500

ఈ-టెండర్లలో పాల్గొనుటకు డిజిటల్ సిగ్నేచర్ పొంది ఉండడం బిడ్డర్ యొక్క బాధ్యత. ఐఆర్ఈపీఎస్ వెబ్‌సైట్ యందు అప్‌లోడ్ చేయబడిన విధంగా అర్హతకు సంబంధించిన విధంగా డాక్యుమెంట్లు సరిపోవలెను. అవసరమైనట్లయితే దిగువ సంతకం చేసిన వారి పిలుపు మేరకు వారి కార్యాలయం యందు బిడ్డరు కోరబడిన పత్రములు తెచ్చి చూపవలసి ఉండును. ఐఆర్ఈపీఎస్ పోర్టల్ ద్వారా చెల్లింపులు లేదా డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయుటలో సంభవించు ఇబ్బందులకు రైల్వే యాజమాన్యం బాధ్యత వహించదు. టెండరు డాక్యుమెంట్‌లో చూపబడిన అన్ని నిబంధనలకు అనుగుణంగా టెండర్లు తిరస్కరించబడును.

టెండర్ కార్యక్రమం: మొత్తం టెండరు విధానం అంతా ఆన్‌లైన్ ద్వారా ఐఆర్ఈపీఎస్ వెబ్‌సైట్ www.ireps.gov.in యందు మాత్రమే జరుగును. ఈ-టెండరు యందు పాల్గొను బిడ్డరు ఐఆర్ఈపీఎస్‌తో రిజిస్టర్ చేసుకొని యుండవలెను.

టెండర్లు ముగిసేయు తేదీ మరియు సమయం: 30-11-2022 గం. 15.00లకు.

ఒకవేళ పై తేదీ సెలవు దినంగా ప్రకటించబడినట్లయితే అదే విధంలో మరుసటి పనిదినము నాడు నిర్వహించబడును.

ఇతర వివరముల కొరకు మా వెబ్‌సైట్ www.ireps.gov.in సందర్శించండి.

ఎస్ఆర్. డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

A1313

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ "http//www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

# 2 నుండి 5 జోన్ల వరకు నీటి సరఫరా అంతరాయం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి టిఎస్ఆర్ కాంప్లెక్స్ ప్రాంగణంలో గల గోదావరి, మాస్టర్ మరియు ఓల్డ్ రిజర్వాయర్లు యొక్క పంపు హౌస్ లకు మరమ్మత్తులు చేయు నిమిత్తం తేది 11.11.2022, 12.11.2022 %ం% 13.11.2022లలో ఈ దిగువ తెలిపిన ప్రాంతాలకు మంచి నీటి సరఫరా ఆలస్యంగా జరుగునని తెలియజేయడమైనది. జోన్-2 లో మధురవాడ, పిఎం పాలెం, ఆరిలోవ సెక్టార్లు : 1 టు 12, చిన్నగదిలి, పెద్దగదిలి, విశాలాక్షి నగర్ మొదలగునవి. జోన్-3 లో గల చిన్న వాల్తేరు, పెద్ద వాల్తేరు, పాండురంగా పురం, రేశవాని పాలెం, పిఠాపురం కోలనీ, పీతలవాని పాలెం, శివాజీ పాలెం, మద్దిలపాలెం, చైతన్య నగర్, వినాయక నగర్, మంగాపురం కోలనీ, జాలరి పేట, ఆదర్శ్ నగర్, వాసవాని పాలెం, ఎంవిపి సెక్టార్లు : 1 టు 12, సీతమ్మ పేట ఏరియాలు, అక్కయాపాలెం ఏరియ, లలితా నగర్, ఎన్జిఓస్ కోలనీ, శ్రీనివాస నగర్, నందగిరి నగర్, నరసింహ నగర్, గణేష్ నగర్, నక్కవాని పాలెం, క్రాంతి నగర్, గాంధి నగర్, సింహాద్రిపురం, లక్ష్మినరసింహ నగర్, ఓల్డ్ వెంకోజీ పాలెం, దుర్గా నగర్ ఏరియా మొదలగునవి. జోన్-4 లో గల వెలంపేట, టౌన్ మెయిన్ రోడ్డు, రంగిరీజు వీధి డౌన్, మంతవారి వీధి, సున్నపు వీధి, రెల్లి వీధి, జబ్బర్ తోట, చిలక పేట, అల్లిపురం ప్రధాన రహదారి, నేరెళ్ళ కోనేరు రోడ్డు, అమ్మవారి వీధి, కుమ్మరి వీధి, కొబ్బరి తోట, నేతాజీ నగర్, అంబేద్కర్ కోలనీ, జెండా చెట్టు డౌన్, కలక్టర్ ఆఫీసు రోడ్డు, దండు బజార్, జాలారి పేట, సాలిపేట, కెజిహెచ్ అప్ గేట్ రోడ్డు, డాబా గార్డెన్స్ ప్రధాన రహదారి, జగదాంబ జంక్షన్ రోడ్డు, నీలమ్మ వీధి ప్రాంతం మొదలగునవి. జోన్-5 లో గల రైల్వే న్యూ కోలనీ, వెంకటేశ్వర కోలనీ, నరేంద్ర నగర్, తాటి చెట్ల పాలెం, సింగాలమ్మ పురం, సింహగిరి కోలనీ, కైలాస పురం, సంజీవయ్య కోలనీ, కప్పరాడ, ధర్మా నగర్, తిక్కవాని పాలెం, కంచర పాలెం, రామ్మూర్తి పంతులు పేట, సుభాష్ నగర్, సిద్ధార్థ నగర్, మహారాణి వీధి, మద్రిపాలెం మెయిన్ రోడ్డు, కరాస, గౌరీ నగర్, మురళీ నగర్ మొదలగునవి.

కావున ప్రజలకు త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచి నీటి సరఫరా విభాగం, జివిఎంసి వారికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమిషనర్ వారి తరుపున తెలియజేయడమైనది.

# పట్టాలు తప్పిన గూడ్స్.. ఏపీలో 9 రైళ్లు రద్దు



రాజమహేంద్రవరం స్టేషన్ సమీపంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పి పక్కకు ఒరిగింది. దీంతో ఒకే ట్రాక్‌పై రైళ్లను అనుమతిస్తున్నారు. ఈ క్రమంలో 9 రైళ్లు రద్దయ్యాయి. రాజమహేంద్రవరం స్టేషన్ సమీపంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పి పక్కకు ఒరిగింది. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు ఈ ఘటన జరిగింది. రైల్వే సిబ్బంది అక్కడికి చేరుకుని మరమ్మతులు చేపట్టారు.

గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో ఒకే ట్రాక్‌పై ఇతర రైళ్ల రాకపోకలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో నేడు బయల్దేరాల్సిన 9 రైళ్లు పూర్తిగా.. రెండు పాక్షికంగా రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. ఈ మేరకు విజయవాడ రైల్వే డీఆర్ఎం ట్వీట్ చేశారు.రద్దయిన వాటిలో విజయవాడ నుంచి విశాఖపట్నం, గుంటూరు-విశాఖపట్నం, విజయవాడ-కాకినాడ పోర్టు మధ్య నడిచే రైళ్లు ఉన్నాయి. విజయవాడ- లింగంపల్లి (12805) రైలును 2 గంటల ఆలస్యంగా నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. పలు రైళ్లు రద్దు కావడం, మరికొన్ని ఆలస్యంగా నడుస్తుండటంతో ఈ ఉదయం విశాఖ రైల్వేస్టేషన్ బోసిపోయింది. మరోవైపు రాజమహేంద్రవరం వద్ద పట్టాలకు మరమ్మతులు పూర్తవడంతో శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌కు లైన్ క్లియర్ చేసి పంపించారు.

# నా ఫోన్ ట్యాప్ అవుతున్నట్టు అనుమానం : గవర్నర్ తమిళిసై

కేసీఆర్ ప్రభుత్వంపై గవర్నర్ తమిళిసై మరోసారి విరుచుకుపడ్డారు. రాజ్‌భవన్.. ప్రగతి భవన్ కాదని, ఫామ్ హౌస్ కేసులో రాజ్‌భవన్‌ను ఇరికించాలని చూశారని ఆరోపించారు.

హైదరాబాద్: కేసీఆర్ ప్రభుత్వంపై గవర్నర్ తమిళిసై మరోసారి విరుచుకుపడ్డారు. రాజ్‌భవన్.. ప్రగతి భవన్ కాదని, ఫామ్ హౌస్ కేసులో రాజ్‌భవన్‌ను ఇరికించాలని చూశారని ఆరోపించారు. గతంలో తుషార్ రాజ్‌భవన్‌లో ఏడీసీగా పనిచేశారని, తుషార్ పేరును ఉద్దేశపూర్వకంగానే తీసుకొచ్చారని విమర్శించారు. ఏ విషయంపై అయినా మాట్లాడేందుకు సిద్ధమని తమిళిసై స్పష్టం చేశారు. తప్పై దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తన ఫోన్ ట్యాప్ (%ూష్ర్తశీఅవ్‌ఖజూ%) అవుతున్నట్టు అనుమానం ఉందని గవర్నర్ తమిళిసై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి కొన్ని బిల్లులు వచ్చాయని గవర్నర్ తమిళిసై తెలిపారు. ఒక్కొక్క బిల్లును సమగ్రంగా పరిశీలిస్తున్నానని, కానీ ఈ లోపే తప్పుడు ప్రచారం జరిగిందని చెప్పారు. బుధవారం గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ రిక్రూట్‌మెంట్ బిల్లుపై ప్రభుత్వాన్ని క్లారిఫికేషన్ కోరానని, కానీ రిక్రూట్‌మెంట్‌ను అడ్డుకుంటున్నట్లుగా ప్రచారం జరిగిందని తెలిపారు. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ బిల్లుకే తొలి ప్రాధన్యత ఇచ్చానని పేర్కొన్నారు.

ప్రభుత్వానికి గవర్నర్ తమిళిసై ప్రశ్నల వర్షం

ప్రభుత్వంపై గవర్నర్ ప్రశ్నల వర్షం కురిపించారు. కొత్తగా రిక్రూట్‌మెంట్ బోర్డు (%=వషితీబత్ఎవత్ దీఖితీఎ%) ఎందుకు అన్నదే నా ప్రశ్న?.. 8 ఏళ్లుగా అనేక వీసీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అన్ని యూనివర్సిటీల వీసీలతో మాట్లాడాను. ఆ తర్వాత డీటైల్డ్ రిపోర్ట్ రూపొందించి ప్రభుత్వానికి పంపా. కొత్త రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటుతో ఎలాంటి ఇబ్బందులు వస్తాయి?.. యూజీసీ నిబంధనలకు లోబడి ఉంటుందా?.. లీగల్‌గా ఇబ్బందులు వస్తే ఏంటి పరిస్థితి... మళ్లీ నియమాకాలు ఉంటాయా?.. బోర్డు ఏర్పాటులో ఎలాంటి ప్రొటోకాల్ పాటిస్తారు?.. మంత్రి సమాచారం రాలేదని చెప్పడం ఆశ్చర్యంగా ఉంది. రాజ్‌భవన్.. ప్రగతి భవన్ కాదు. విద్యార్థులు ఎవరైనా నేరుగా రాజ్‌భవన్ రావచ్చు" అని తమిళిసై ప్రకటించారు.

# నవంబర్ 10 న పాఠశాల స్థాయి కౌశల్ క్విజ్ పోటీలు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** గురువారం నాడు పాఠశాల స్థాయిలో కౌశల్ క్విజ్ పోటీలు కాకినాడ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తారని కాకినాడ జిల్లా కౌశల్ కోఆర్డినేటర్ శృంగారపు వెంకటేశ్వరరావు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో నిబిడీకృతమై ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని ప్రోత్సహించుటకు ఇలాంటి పోటీ పరీక్షలు అవసరమని ఆయన తెలిపారు. భారతీయ విజ్ఞాన మండలి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాఠశాల స్థాయి కౌశల్ క్విజ్ పోటీలు నవంబర్ 10 న జరుగుతాయి. కాకినాడ జిల్లా వ్యాప్తంగా 236 పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని గత సంవత్సరం కన్నా ఇది ఎక్కువ అని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో ఆన్లైన్ పోటీ పరీక్షలకు ఆదరణ పెరుగుతుంది అనడానికి ఇది తార్కాణం అన్నారు. పదో తారీఖున ఆన్లైన్ క్విజ్ ఎవరి పాఠశాలలో వారే పాఠశాల కోఆర్డినేటర్ నిర్వహిస్తారని ఒక పాఠశాలలో ఎనిమిదో తరగతి నుంచి గరిష్టంగా పదిమంది 9 వ తరగతి నుంచి గరిష్టంగా పదిమంది పదో తరగతి నుంచి గరిష్టంగా పదిమంది విద్యార్థులు పాల్గొనవచ్చు. పరీక్ష ఆన్లైన్ లింకును వాట్సప్ గ్రూపు ద్వారా 236 పాఠశాలలకు పదవ తేదీ ఉదయం పంపిస్తారన్నారు. వేరువేరు తరగతులు వేరువేరు లింకులు ఉంటాయి. ఎనిమిదో తరగతి ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు, 9వ తరగతి 11:30 నుంచి 1:00 వరకు, పదోతరగతి 2:00 నుంచి 3:30 వరకు ఈ పరీక్ష రాయవచ్చు. పరీక్ష వ్యవధి గంట మాత్రమే అన్నారు.విద్యార్థులు వారి మొబైల్ ఫోన్ ద్వారా లాగిన్ యూజర్ ఐడి పాస్వర్డ్ క్రియేట్ చేసి ఈ పరీక్ష రాయాలన్నారు.గణితం 15 మార్కులు, ఫిజికల్ సైన్స్ 10 మార్కులు,బయాలజీ 10 మార్కులు, భారతీయ శాస్త్రవేత్తలు విజ్ఞాన రంగంలో చేసిన సేవపై 10 మార్కులు మొత్తం 45 మార్కులకు ఈ పరీక్ష ఉంటుందని, మాక్ టెస్ట్ రాయకపోయినా మెయిన్ టెస్ట్ (పాఠశాల స్థాయి ప్రాథమిక పరీక్ష నవంబర్ 10న)రాయవచ్చని కౌశల్ 2022 కాకినాడ జిల్లా కోఆర్డినేటర్ ఎస్ వెంకటేశ్వరరావు గారు తెలిపారు.

# తిరుపతిలో 5గురు విద్యార్థుల అదృశ్యం

తిరుపతి: నెహ్రూనగర్‌లో ట్యూషన్‌కు వెళ్లిన ఐదుగురు విద్యార్థుల అదృశ్యం కలకలం రేపుతోంది.తిరుపతి: నెహ్రూనగర్‌లో ట్యూషన్‌కు వెళ్లిన ఐదుగురు విద్యార్థుల అదృశ్యం కలకలం రేపుతోంది. 10వ తరగతి చదువుచున్న ముగ్గురు బాలికలు, ఇద్దరు బాలురు అదృశ్యమయ్యారు. తమ పిల్లలింకా ఇంటికి రాలేదంటూ తల్లిదండ్రులు.. కన్నీరుమున్నీరవుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన తిరుపతి వెస్ట్ పోలీసులు.. అదృశ్యమైన వారి కోసం మూడు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. పూర్తి సమాచారం అందవలసి ఉంది.

# విశాఖలో మోడీ సభను జయప్రదం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖలోఈనెల 12వ తేదీన జరుగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొనే సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత కోరారు. అనకాపల్లి 82 వ వార్డు మూడు, నాలుగు సచివాలయాల ప్రాంగణంలో బుధవారం జరిగిన అధికారులు, సిబ్బంది సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 12వ తేదీన విశాఖలో సమావేశం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడే ఎన్నో నిర్ణయాలు జరుగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు మాట్లాడుతూ మంత్రి గుడివాడఅమర్నాథ్ నేతృత్వంలో పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనడానికి సన్నద్ధం అవుతున్నామన్నారు. ఇందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జీవీఎంసీ ఏపీడి దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ కార్యదర్శి గైపూరి రాజు, నాయకులు పలకా వాసు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూములు రీ సర్వే ప్రభుత్వ సాహసోపేతమైన నిర్ణం




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మంగా చేపట్టి పై ఎస్సార్ శాశ్వత భూ హక్కు భూరక్ష పథకంలో చేపట్టిన భూముల రీ సర్వేను ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలని ఐటిడి ఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు పాడేరు. ఐటిడి ఏ సమావేశ మందిరంలో అనంతగిరి, కొయ్యూరు, అరకు వ్యాలీ మండలాల మండల సర్వేయర్లు, సచివాలయం సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో భూముల రీ సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములను రీ సర్వే చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆరునెలలో 8 సర్వేపూర్తి చేయాలన్నారు. ఇద్దరు సర్వే సాంకేతిక నిపుణులు, ఇద్దరు వి ఆర్ ఓలు, ఇద్దరు సర్వేయర్లు బృందంగా ఏర్పడి రెండు సర్వే రోవర్లుతో సర్వే చేయాలన్నారు. పట్టా భూములు, ప్రభుత్వ భూములు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములపై సర్వేయర్లకు అవగాహన ఉండాలన్నారు. అందరూ సమిష్టిగా పని చేసి గిరిజనులకు మేలు చేయాలని సూచించారు. సర్వే చేస్తున్న గ్రామంలో ముందుగా వాలంటీర్లకు సమాచారం అందించి రైతులను చైతన్యవంతం చేయాలన్నారు. సర్వే ప్రక్రియ జరిగేటప్పుడు సంబంధిత యజమాని సమక్షంలో వివాదాలకు తావు లేకుండా సర్వే చేయాలన్నారు.

ఈ సమావేశంలో సర్వే సహాయ తాహశీల్దారులు, సంచాలకులు వై. మోహన రావు, మండల సర్వేయర్లు, సచివాలయం సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు బూడిదె లో పరవాడ ప్రజలు !



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడ ప్రజలు బొగ్గు బూడిదలో నిత్యం నివసిస్తున్నారు. ప్రతిరోజు వందల కొలది బొగ్గు లారీలు పరవాడ మీదుగా ఎన్టిపిసి, హిందూజా పరిశ్రమలకు రవాణా సాగిస్తూ వాటి నుంచి వెలువడే బొగ్గు బూడిద పరవాడ ప్రజలను అనారోగ్య పాలు చేస్తుంది. ముఖ్యంగా మండల ఆఫీసు, సబ్ స్టేషన్, ఊటగడ్డ జంక్షన్ వద్ద రోడ్లు భారీగా గుంతల పడటంతో బొగ్గు బూడిద లారీ నుంచి కింద పడి అటుగా ప్రయాణించే ప్రయాణికులకు నాన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు సుమారు పదిమంది పని వాళ్ళతో రోడ్లను సుప్రపరిచి నీటిని జల్లించేవారు. కానీ నేడు పరవాడ పరిస్థితి చూస్తుంటే పోర్ట్ కన్నా అద్వానంగా తయారయింది. మండలంలో అధికార పార్టీకి చెందిన ఎంపీపీ, జడ్పిటిసి ఉన్న దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, ఏసీ కార్లలో తిరిగే వాళ్ళకి ఏం తెలుసు మా ఇబ్బందులు అంటూ ప్రజలు విమర్శనలు కురిపిస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి నిధులు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే మాత్రం పరవాడ మండల ప్రజల ఇబ్బందులను పట్టించుకోవటం లేదని ఇదేనా వైకాపా ప్రభుత్వం తీరు అని ప్రశ్నిస్తున్నారు. ఎప్పటికైనా మా బ్రతుకులు ఇంతే అని ప్రజలు సర్దుకుపోతున్నారు. దీనిపై శాశ్వత పరిష్కారం చూపించే నాయకులు కొరకు ప్రజలు ఎదురుచూస్తున్నట్లు తెలుస్తుంది.

# పాలకొలుపు మహోత్సవ గోడపత్రికల ఆవిష్కరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి గవరపాలెంశ్రీ పెదరామస్వామి గుడి ఆవరణంలో మాజీ మంత్రిశ్రీ పెదరామ ఆలయ ధర్మకర్త దాడి వీరభద్రరావు దంపతుల ఆధ్వర్యంలో ఆడారి నూకయ్య సేవా గరిడి (తాడిపెద్ద సేవ) ద్వితీయ పాలుకొలుపు మహోత్సవం జరుగునున్నసందర్భంగా దాడి జగన్ ప్రభాకర్ దాడి జై వీర్ చేతుల మీదుగా గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది.దశమి శుక్రవారం అయినా ఈ నెల 18 రాత్రి 8 గంటల నుండి పాలకొలుపు కార్యక్రమం ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. 19 ఉదయం 8 గంటలకు పాలుకొలుపు 40 తాడిపెద్ద సేవలతో పురవీధుల్లో ఊరేగింపుగా శారదానదికి వెళ్లి పుణ్యస్నానం చేయించడం జరుగుతుందన్నారు. అనంతరం పెదరామ స్వామి గుడి వద్ద సుమారుగా 10 వేల మందికి అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దరామ యూత్ సభ్యులు ఆడారి నాగభూషణం జగన్నాథరావు. కర్రీ గణేష్. కర్రీ శివన్నారాయణ. వీరి నాయుడు. కర్రి అప్పారావు,. కాండ్రేగుల శ్రీరామ్, కర్రీ అప్పాజీ, కోరిబిల్లీ ఆరుద్ర, ఆళ్ల శ్రీనివాసరావు,, కోరుబిల్లి పరి, కల్పనా శ్రీను, సూరి శెట్టి బంగారాజు, కొణతాల వాసు, కర్రీ నారాయణరావు,బుద్ధ ప్రభాకర్,, దాడి శ్యామ్, బాను,ఆటో లచ్చ,, చిన్న , పెంటకోట సతీష్, సాంబ, పీలా గణేష్, అప్పు, శ్యామ్, కుమార్, చిన్నికొనతాల శ్రీను,,, గోపి,పెద్దరామ యూత్, పెద్ద రామ జాంటీ యూత్, తాడిపెద్ద సంఘం, తదితరులు పాల్గొన్నారు

# 11 వేల మందికి ఉద్వాసన : మెటా



ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా అనుకున్నట్లుగానే ఉద్యోగాల కోత మొదలుపెట్టింది. కంపెనీలో పనిచేస్తున్న 11 వేల మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు ప్రకటించింది.

ఊహించిందే జరిగింది. ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా అనుకున్నట్లుగానే ఉద్యోగాల కోత మొదలుపెట్టింది. కంపెనీలో పనిచేస్తున్న 11 వేల మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు ప్రకటించింది. ఉద్యోగుల సంఖ్యను 13 శాతం మేర తగ్గించుకుంటున్నట్లు మెటా చీఫ్ ఎగ్జిక్యూటివ్ మార్క్ జుకర్ బర్గ్ బుధవారం ప్రకటించారు. ఈ మేరకు తన బ్లాగ్‌లో రాసుకొచ్చారు.

ఉద్యోగుల తొలగింపు విషయాన్ని మెటా చరిత్రలో కఠినమైన రోజుగా జుకర్‌బర్గ్ అభివర్ణించారు. కంపెనీలో పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల్లో 13 శాతం అంటే 11 వేల మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు చెప్పారు. అలాగే, కంపెనీ ఖర్చులను తగ్గించుకోవడంపై దృష్టి పెడతామని, నియామకాలను నిలిపివేయనున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది తొలి త్రైమాసికం వరకు నియామక ప్రక్రియను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. తొలగింపునకు గురైన ఉద్యోగులకు ఈ సందర్భంగా మార్క్ క్షమాపణ చెప్పారు.

2004లో ఫేస్‌బుక్ ప్రారంభమైన తర్వాత ఈ స్థాయిలో ఉద్యోగాలను తొలగించడం ఇదే తొలిసారి. డిజిటల్ ప్రకటనల ఆదాయం తగ్గుముఖం పట్టడం, మాంద్యం భయాలు వెంటాడుతున్న వేళ మెటా నుంచి ఈ నిర్ణయం వెలువడడం గమనార్హం. ప్రస్తుతం మెటాలో సుమారు 87 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇటీవల ట్విటర్‌ను హస్తగతం చేసుకున్న ఎలాన్ మస్క్ సైతం సగం మంది ఉద్యోగులను తొలగించిన సంగతి తెలిసిందే. మరోవైపు సిలికాన్‌వ్యాలీకి చెందిన ఇతర కంపెనీలు సైతం నియామకాలను తగ్గించుకోవాలని ఇప్పటికే నిర్ణయించాయి.

# బెడ్ లైట్ వెలిగిందో డేంజర్



## చిత్రానికి ప్రేక్షకులు నీరాజనం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జామి ప్రసాద్ వాగ్దేవి హీరో హీరోయిన్లుగా,,, కీర్తన భీమిలి రమేష్, నందిని , నందిని రవినాగ్... రవితేజ వెంకీ ఏ యూ ప్రసాద్. శ్రీరామమూర్తి,, శ్రీకాంత్ ప్రధాన పాత్రధారులుగా, నేడు విడుదలైన చిత్రం బెడ్ లైట్,,, ఈ చిత్రం... జామీ ప్రసాద్ స్వీయ దర్శకత్వంలోనే కాకుండా..24 క్రాఫ్స్ తానే నిర్వహించడం మిక్కిలి అభినందనీయమని నగర కళాకారులు అభిప్రాయపడ్డారు ఈ సందర్భాన్ని పురస్కరించిన కొని, చిత్రంలోని నటీనటులు దర్శకులు ఈ చిత్రంలోని నటీనటులు దర్శకులు మీడియాతో మాట్లాడారు,, రవి రవినాగ్... మాట్లాడుతూ మాట్లాడుతూ నటనకు స్కోప్ ఉన్న పాత్ర లభించిందని, ప్రస్తుతం రెండు థియేటర్లో తన సినిమాలు ఆడుతుండడం ఆనందదాయకమని ఈ చిత్రంలో అవకాశం కల్పించడం దర్శకునికి సభాముఖంగా కృతజ్ఞతలు అన్నారు. నందిని మాట్లాడుతూ భీమిలి రమేష్ కి భార్యగా నటనకు స్కోప్ ఉన్న పాత్ర లభించిందని. చెప్పారు.

నటుడు ఏయూ ప్రసాద్ మాట్లాడుతూ... ఈ చిత్రంలో మాంత్రికుని క్యారెక్టర్ వివరించడం తనకు అదృష్టంగా భావిస్తున్నాను అని తెలియజేశారు... ఇంకా ఈ కార్యక్రమంలో.... సినీ నటుడు ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్.. బాబు దేవ్ మాట్లాడుతూ... హారర్ సస్పెన్స్ నేపథ్యంలో నిర్మించిన గొప్ప చిత్రమని చిత్రాన్ని రెండు విభాగాలుగా విడదీసి మొదటి భాగంగా తెరకెక్కించారని,,, రెండవ భాగం త్వరలో విడుదలవుతుందని... జామి ప్రసాద్ దర్శకత్వంలోతాను కూడా నటించాలని... కోరుకుంటున్నానని చెప్పారు, జానీ ప్రసాద్ గారు 24 గ్రాఫ్స్ నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు... ఇంకా ఈ కార్యక్రమంలో నగర కళాకారులు నగర సినీ నటులు నగర ప్రముఖులు అధిక సంఖ్యలో సక్సెస్..ని ఎంజాయ్ చేసి దర్శకునికి అభినందనలు తెలియజేశారు.

# నూతన వాహనాలను ప్రారంభించిన నగర మేయర్, కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోనల్ కమిషనర్లు కొరకు నూతనంగా కొనుగోలు చేసిన బోలేరా వాహనాలను జివిఎంసి ప్రధాన కార్యాలయంలో బుధవారం నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ పి రాజాబాబు కలసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ జివిఎంసి జోనల్ కమిషనర్లకు నూతనంగా 8 బోలేరా వాహనాలను కొనుగోలు చేసామని, వీటిని ప్రతి జోన్ కు జోనల్ కమిషనర్లకు కేటాయించామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న వాహనాలు 2011లో కొన్నారని అవి అధికంగా మరమ్మత్తులకు గురవుతున్నాయని వాటి స్థానంలో నూతనంగా వాహనాలను కొనుగోలు చేశామని తెలిపారు. వీటిని జివిఎంసి సాధారణ నిధుల నుండి రూ.80 లక్షలతో కొనుగోలు చేశామన్నారు. ఈ వాహనాలను 8 జోనల్ కమిషనర్లకు అందజేశామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి ఫ్లోర్లీడర్ బాణాల శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీరు కృష్ణారావు, కార్యనిర్వాహన ఇంజనీర్ సుబ్బారావు, ఉప కార్యనిర్వహణ ఇంజనీర్ శ్రీరామ్మూర్తి, మెకానికల్ ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో సైర విహారం చేస్తున్న పందుల గుంపు

ప్రధాన రహదారులు, వీధులలో యథేచ్ఛగా సైర విహారం
పొంచిఉన్న వ్యాధుల ముప్పు
నియంత్రణపై మునిసిపాలిటీ నిర్లక్ష్యం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతిపురం మున్సిపాలిటీలో దశాబ్దాలుగా వెంటాడుతున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించడంలో అధికార యంత్రాంగం విఫలం అవుతుంది. పట్టణం విస్తరణలో భాగంగా రోజురోజుకు కాలనీలు పెరుగుతున్నాయి. వాటిలో ప్రధాన లతోపాటు వీధులలో, కాలనీలలో నిత్యం ప్రజలను వేధిస్తున్న సమస్య పందులు సంచారం. ఓవైపు అధికారులు వాటి నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు చెబుతున్న వాటి సంచారం మాత్రం ప్రతి సంవత్సరం పెరగడం గమనార్హం. పట్టణంలో పందుల పెంపకం వెనుక మాఫియా ముఠా ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇందుకు పట్టణంలో సంచరిస్తున్న పందులు సంఖ్య తార్కాణంగా చెప్పవచ్చు. సుమారు వెయ్యికి పైగా పందులు పగలు రాత్రి తేడా లేకుండా ప్రధాన రహదారులు వీధులలో, కాలనీలలో సంచారం చేస్తున్నాయి. పట్టణంలో వివిధ ప్రాంతాలలో ఖాళీగా ఉన్న ప్రదేశం స్థలాల్లో వాటి స్థావరాలుగా ఎంచుకో వడం విశేషం. వీటిని ప్రతిరోజు పట్టణంలో అధిక సంఖ్యలో ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో, హెూటల్స్, ఫంక్షన్ హాల్స్ మిగిలిపోయిన ఆహార పదార్థాలను సేకరించి పెడుతున్నట్లు తెలుస్తుంది. గతంలో స్వైన్ ఫ్లూ, మెదడు వ్యాపు, తదితర వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారు. గతంలో ప్రత్యేక బృందాలను రప్పించి వాటిని పుట్టించి ఇతరత్రా సుదూర ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు చేశారు. కరోనా విపత్కర పరిస్థితుల నేపథ్యంలో పందులు నియంత్రణకు చర్యలు చేపట్టకపోవడంతో వాటి సంఖ్య గణనీయంగా పెరిగిందనే పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వచ్చిన పార్వతీపురం కమిషనర్ రామప్పలనాయుడు స్వచ్ఛ భారత్ పై ముందడుగు వేసి పట్టణ ప్రణాళిక ను మార్చి ఉద్దేశంతో ముందడుగు వేస్తున్న అప్పటికే మున్సిపల్ సిబ్బంది సహకరించ క పోకపోవడంతో కమిషనర్ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా శానిటరీ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. పందులు యాదేచ్ఛగా జూనియర్ కళాశాల లో, జిల్లా జడ్జి ఇంటి ముందు జిల్లా కోర్టు ఆవరణలో తిరుగుతున్నాయి. మున్సిపాలిటీ సిబ్బందికి కమిషనర్ ఎన్ని సమావేశాలు పెట్టి అవగాహన కనిపించినప్పుడు కూడా పనులు మాత్రం కూతురు మాత్రంగానే సాగుతున్నాయి. ఓవైపు వింత వ్యాధులు ప్రబల తుంటే పారిశుద్ధ్య నిర్వహణ పందుల నిరోధం పై మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడం పట్ల తీవ్రస్థాయిలో ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల మున్సిపల్ సమావేశాలలో ప్రతి పక్ష మునిసిపల్ కౌన్సిలర్ కోరాడ నారాయణ రావు మునిసిపల్ కమిషనర్ రామప్పలనాయుడు కు ఎన్నో సార్లు పంట పొలాలు పాడు చేస్తున్నాయని విన్నవించు కున్నారు. అయినప్పటికీ ఇంతవరకు స్పందన లేదు ప్రతి వీధిలో నిత్యం పందులు దర్శనమిస్తూనే ఉన్నా మునిసిపాలిటీ, ప్రజా ఆరోగ్య విభాగం నిద్ర నటిస్తున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పందుల సంచారంను నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు వాపోతున్నారు.

పందులు సంచారం పై మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడుకు వివరణ కోసం ఫోన్ చేయగా స్పందించడం లేదు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.